వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 177 విశాఖపట్నం, 25 ఏప్రియల్ 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

చందనోత్సవంపై మాట్లాడిన మంత్రి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ సింహాచల అప్పన్న చందనోత్సవం సంధర్భంగా భక్తులు అనుకున్నదానికంటే రెట్టింపు స్థాయిలో వచ్చి స్వామి వారి నిజరూప దర్శనం చేసుకున్నారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో చందనోత్సవం యాత్ర కు సంబంధించి పత్రికా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి చందనోత్సవం యాత్రకు భక్తులు రెట్టింపు స్థాయిలో వచ్చారని తెలిపారు. గత సంవత్సరపు తప్పిదాలను సమీక్షించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఇంకా అదనపు ఏర్పాట్లు చేసామని, అయినను భక్తులు ఇంకా అధిక సంఖ్యలో (సుమారుగా మొత్తం రెండు లక్షల ఇరవై వేలు) రావటం వలన మరియు వీఐపీలు తాకిడి అధికంగా ఉన్నందున కొంతమేర భక్తులకు అసౌకర్యం కలిగిందని తెలియజేశారు. రెండు రోజులు రెండు దినములు కావడం వల్ల భక్తులు అధిక సంఖ్యలో వచ్చారని అందువల్ల దర్శనం చేసుకోవడంలో కొంత ఆలస్యం జరిగిందని , ఎక్కడా ఎటువంటి తోక్కిసలాట జరగలేదని అన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు కొంత సమయం తర్వాత అంతరాలయం దర్శనాలను కూడా వినిపివేసినట్లు తెలిపారు.ఒక రోడ్డు మార్గం ఉండుట వలన పెద్ద మొత్తంలో వాహనాలు వచ్చినందున అంతరాయం ఏర్పడిందని అన్నారు. ఉచిత దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగలేదని స్పష్టం చేసారు. వారికి దర్శనం కోసం క్యూలైన్ల ఏర్పాటు, మంచినీరు, మజ్జిగ సరఫరా తదితర ఏర్పాట్లుపై సామాన్య భక్తులు సంతృప్తి చెందారని మంత్రి తెలిపారు.

రూ. 1000/- మరియు రూ 1500/-టికెట్లు జారీ విషయంలో జిల్లా యంత్రాంగం తెలిపిన దాని కంటే అధనంగా జారీ అయినట్లుగా తన దృష్టికి వచ్చిందని దానిపై విచారణ జరిపి అందుకు భాద్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

రూ1000/- మరియు రూ 1500/- టికెట్లుపై ముద్రించిన సమయంలో కాకుండా భక్తులందరు ఒకే సమయంలో రావడం వల్ల దర్శనానికి కొంత ఆలస్యం, భక్తులకు ఇబ్బంది కలిగిందని అన్నారు. తెల్లవారు జామున 4 నుంచి 6.30 గం. మధ్యలో ఎటువంటి ట్రాఫిక్ ఆటంకాలు లేకుండా దర్శనాలు జరిగాయని, సుమారు 7 గంటల ప్రాంతంలో ఒక ప్రైవేటు కారు మరియు 11 గంటల ప్రాంతంలో రెండు ప్రైవేటు కార్లు బ్రేక్ డౌన్ జరిగి ట్రాఫిక్ ఆటంకాయం జరిగింది అని తెలిపారు. పోలీస్ సిబ్బంది టాయ్ వెహికల్ ద్వారా వాటిని తొలగించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించడం జరిగినది అని అన్నారు . సాయంత్రం 4.30 , 6.30 మధ్యలో ఆర్టీసీ బస్సు టైర్ సంపులో ఇరుక్కుపోవడం వలన కొంతమేర ట్రాఫిక్ ఆంతరాయం జరిగిందని దానిని కూడా సరిదిద్దడం జరిగిందని అన్నారు.

దర్శన టికెట్ల ముద్రణపై వచ్చిన ఆరోపణలపై చర్చించి దేవదాయ శాఖ సిబ్బంది వైఫల్యంపై విచారణ జరిపి అందుకు భాద్యులైన వారిపై తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆలయం వెలుపల భక్తుల రద్దీ గమనించిన జిల్లా కలెక్టర్ భక్తుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ఆలయం లోపల ఉన్న భక్తులకు దర్శనం తొందరగా కల్పించి ఖైటకు పంపే క్యూలైన్ లను స్వయంగా పర్యవేక్షించి భక్తులకు దర్శనం తొందరగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. క్యూలైన్ లో భక్తులకు చల్లని మజ్జిగ, మంచినీరు, బిస్కట్లు పంపిణీ చేసామని తెలిపారు. జిల్లా యంత్రాంగం ఏర్పాట్లులో ఎటువంటి లోపం జరగలేదని వివరించారు.అయితే భక్తులు దర్శనానంతరం ఎంతో తమ సంతృప్తిని వ్యక్తం చేసారని పేర్కొన్నారు.అదే భావంతో అధికారులు సాధ్యమైనంత ఎక్కువ మందికి దర్శనం కల్పించే ప్రయత్నం చేసారని అన్నారు.

భక్తులు ఉచిత దర్శనం చేసుకునేందుకు ఐదు కిలోమీటర్ల మేర అప్ హిల్ బస్సాండ్ నుండి లోవ తోట మీదుగా 2.6 మీటర్ల వెడల్పాటి బారికేడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని , రూ. 300 భక్తులు దర్శనం చేసుకునేందుకు ఏలుగా 3.9 కిలోమీటర్ల నీలాద్రి గేటు నుండి 2.6 మీటర్ల వెడల్పాటి లాంటి బారికేడ్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. రూ.1000 భక్తులు దర్శనం చేసుకునేందుకు ఏలుగా 2.4 కిలోమీటర్ల మేర మే ఐ హెల్ప్ యు నుండి 2.6

(మిగతా 2లో)

భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రతిష్టాత్మకం

విజయనగరం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకే కాకుండా, రాష్ట్రానికే ఎంతో ప్రతిష్టాత్మకమని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. మే 3వ తేదీన ముఖ్యమంత్రి చేతులమీదుగా జరిగే ఎయిర్‌పోర్టు శంకుస్థాపన కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు.

విమానాశ్రయ శంకుస్థాపన, ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహణకు అధికార యంత్రాంగం చేయాల్సిన ఏర్పాట్లపై, వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో సోమవారం మంత్రి బొత్స సత్యనారాయణ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు చేస్తున్న ఏర్పాట్లను, ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు అప్పగించిన బాధ్యతలను వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. హెలీప్యాడ్, భూమి పూజ, పైలాన్ ఆవిష్కరణ, బహిరంగ సభ వేదికల వద్ద ప్రత్యేకాధికారులను నియమించి, వారికి బాధ్యతలు అప్పగించాలని సూచించారు. పటిష్ట బందోబస్తు నిర్వహించాలని జిల్లా ఎస్‌పికి ఆదేశించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని తిలకించేందుకు ప్రజలు భారీ ఎత్తున తరలివస్తారని అన్నారు. వారంతా సభకు వచ్చి, తిరిగి ఇంటికి వెళ్లేవరకు ఎక్కడా ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా త్రాగునీరు, మజ్జిగ విస్తృతంగా పంపిణీ చేయాలన్నారు. వాటర్ ట్యాంకర్లను కూడా సిద్ధంగా ఉంచాలన్నారు. అత్యవసర సమయంలో ఉపయోగించేందుకు ముందు జాగ్రత్త చర్యగా నాలుగు 104 వాహనాలను కూడా సిద్ధం చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన జిల్లాలో ఆరోజు ఉదయం 10.30కు ప్రారంభమై, మధ్యాహ్నం 12.30 కల్లా ముగుస్తుందని చెప్పారు. ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండి, తమకు అప్పగించిన బాధ్యతలను సజావుగా నిర్వహించి, సిఎం పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి కోరారు.

ఈ సమావేశంలో

(మిగతా 2లో)

పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పారిశుద్ధ్య పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ఆదివారం జరిగిన సింహాచలం సింహాద్రి అప్పన్న చందనోత్సవం అనంతరం పారిశుద్ధ్య పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సింహాచలం కొండపైన, దిగువభాగాన పారిశుద్ధ్య పనులు వేగవంతం చేసి వ్యర్థాలను వెనువెంటనే తొలగించి డంపింగ్ యార్డుకు తరలించాలని అధికారులను ఆదేశించారు. సింహాచలం కొండపైన, దిగువన పాత గోసాల నుండి అడివివరం వరకు వ్యర్థాలు ఉన్నాయని రెండు పూటల పారిశుద్ధ్య కార్మికులను ఉపయోగించి పుభ్రం చేయించాలన్నారు. చెత్త తరలించే వాహనాలు అదనపు ట్రిప్పులతో చెత్తను తరలించాలని ఆదేశించారు. వ్యర్థాలను తరలించేటప్పుడు ఆ వాహనాలకు తప్పని సరిగా నెట్ ఉపయోగించాలని సూచించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్ సంతోషి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శాస్త్రి, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

స్పందన వినతులను సకాలంలో పరిష్కరించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ప్రజల నుండి వచ్చే స్పందన వినతులను సకాలంలో పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశమందిరంలో స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి , ఇతర అధికారులతో కలసి జాయింట్ కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

అనంతరం ప్రజల దగ్గర నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 190 విజ్ఞప్తులు అందాయి.

వేడిగాలులు మరియు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజల జాగ్రత్తగా ఉండాలి: జాయింట్ కలెక్టర్

వేడిగాలులు మరియు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు వెళ్లవద్దని జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ పిలుపునిచ్చారు. ఈ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించే మార్గాలపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మరియు వేడిని అధిగమించడానికి ప్రజలకు సహాయపడే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వడదెబ్బ నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వడదెబ్బకు గురవుతున్న వారికి ప్రథమ చికిత్స చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు.బాధితులకు ప్రతి (పి హెచ్ సి) లో ప్రత్యేక పడకలు ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపల్ అధికారులు, డ్వామా అధికారులు ప్రజలకు మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ కార్మికులు తెల్లవారుజామున పని చేసేలా డ్వామా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టం

వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆర్బీకేల ద్వారా రైతులకు సూచించాలని ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో పిలలు త్రాగుటకు సరిపడ మంచినీరు ఏర్పాటు చేయాలని డీఈఓ కు సూచించారు.

ఈ నెల 26వ తేదిన డీఆర్సీ సమావేశం: ఈ నెల 26వ తేదిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశం కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ తెలిపారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.

వైసీపీ ప్రభుత్వంపై ఛార్జ్‌షీట్ : సోమువీర్రాజు

అమరావతిపై బీజేపీ ఏపీ చీఫ్ సోము వీర్రాజు కీలక వ్యాఖ్యలు చేసారు. వైసీపీ ప్రభుత్వం పైన ఛార్జ్ షీటు విడుదల చేస్తామని వెల్లడించారు. మే 5వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యల పైన ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు.

ఏపీలో ఓటు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉందన్నారు. అమరావతికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేసారని..బీజేపీ అమరావతికి కట్టుబడి ఉందని సోము వీర్రాజు స్పష్టం చేసారు. కేంద్రం అమరావతిలో నిర్మాణాలకు నిధులు ఇస్తే ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు.

ఏపీలో బీజేపీ నేతలకు పార్టీ రాష్ట్ర సహ ఇంఛార్జ్ సునీల్ దేవధర్ పలు సూచనలు చేసారు. సాధారణ ఎన్నికలకు ఏడాది కూడా సమయం లేదని, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల గురించి ఆలోచించాల్సిన పని లేదన్నారు. రాష్ట్రంలో కేవలం బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయం అని ప్రజలకు చెప్పాలని సూచించారు. కుటుంబ పార్టీల పాలనకు చరమగీతం పాడతామని.. బీజేపీ నేతలు, కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి ఈ విషయాలు చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

గుంటూరులో పొయిన వాళ్ల గురించి ఆలోచన వద్దని, తులసి రామచంద్ర ప్రభు వచ్చారన్నారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డివంటి పెద్ద నాయకులు బీజేపీలోకి వచ్చారన్నారని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ పాతబస్తీలో ఒవైసీ సోదరుల అరాచకాలు అడ్డుకున్నది కిరణ్ కుమార్ రెడ్డేనని సునీల్ దేవధర్ పేర్కొన్నారు.

గుంటూరులో జిన్నా టవర్‌కు ఆ పేరు ఉండటానికి వీల్లేదని

(మిగతా 2లో)

ఏపీ హైకోర్టుకు కీలక సూచనలు చేసిన సుప్రీంకోర్టు

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 1పై దేశ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు ముగిశాయి. తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు కందుకూరు, గుంటూరుల్లో రోడ్ షో, బహిరంగ సభల్లో తొక్కిసలాట నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ఈ జీఓను జారీ చేసింది.

రోడ్లపై బహిరంగ సభలు, ర్యాలీలను నిషేధించింది. ర్యాలీలను చేపట్టడంపైనా ఉక్కుపాదం మోపింది. జాతీయ రహదారులు, రాష్ట్ర రోడ్డు-రవాణా మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉన్న రోడ్లపై బహిరంగ సభలు గానీ, ర్యాలీలను గానీ నిర్వహించడాన్ని నిషేధించింది ఏపీ హోం మంత్రిత్వ శాఖ. మున్సిపాలిటీల ఆధీనంలో ఉన్న రోడ్లను కూడా దీని పరిధిలోకి తీసుకొచ్చింది.

పంచాయతీ రాజ్ రహదారులపైన ఈ ఉత్తర్వులు అమలవుతాయని స్పష్టం చేసింది. ఇరుకు రోడ్లు, సందుల్లో సభలను నిర్వహించడానికి, ర్యాలీలను చేపట్టడానికి అనుమతి లేదని వివరించింది. ప్రత్యేక సందర్భాల్లో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్లు, పోలీస్ కమిషనర్ అనుమతి తీసుకుని అలాంటి ప్రదేశాల్లో బహిరంగ సభలు, ర్యాలీలను నిర్వహించే వెసులుబాటును కల్పించింది ప్రభుత్వం.

అలాంటి సమయంలో జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు ఇచ్చే

(మిగతా 2లో)

DISTRICT MANAGERS
Visakha Samacharam
Telugu Daily
is looking for dynamic persons
Who can appoint
ADVERTISEMENT FRANCHISES
& STAFF REPORTERS
at all the major cities in combined
VISAKHAPATNAM,
VIZIANAGARAM,
SRIKAKULAM,
EAST and WEST
Godavari Districts.
Salary @ Rs.20,000/-
plus perks.
Call 8247526179.

(మొదటి పేజీ తరువాయిలు)

చందనోత్సవంపై మాట్లాడిన మంత్రి

మీటర్లు వెడల్పాటి బారికేడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ.1500 విఐపి లు మరియు వివిఐపి భక్తులు దర్శనం చేసుకునేందుకు వీలుగా 0.3 కి.మీ మేరా మే ఐ హెల్ప్ యు నుండి 2.6 మీటర్ల వెడల్పాటి బారికేడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు . 82 పర్మినెంట్ టాయిలెట్లు , 75 మొబైల్ టాయిలెట్లు , కొండ దిగువన 55 మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. భక్తులందరికీ ఉచిత అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ సంవత్సరం భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున చలువ పందిళ్ళు ఏర్పాటు చేశామని అన్నారు.కొండ పై భాగాన , దిగువ ప్రాంతంలో పెద్ద మొత్తంలో కార్లు మరియు బైకులు కొరకు పార్కింగ్ కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రెండవ ఘాట్ రోడ్డు ఏర్పాటు కు ముఖ్యమంత్రి గారితో చర్చించి చర్యలు తీసుకుంటామని , మరల ఇటువంటి తప్పిదాలు పునరావృతం కాకుండా ఏర్పాట్లు చేస్తామని వివరించారు. కొత్తగా క్యు లైన్ల ఏర్పాటు, అదనపు పార్కింగ్ కొరకు సమగ్ర ప్రణాళిక చేస్తామని అన్నారు.

భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రతిష్టాత్మకం

జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్సి ఇందుకూరి రఘురాజు, ఎంఎల్ఎ శంబంగి వెంకట చినప్పలనాయుడు, ఎస్పి దీపిక, జెసి మయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంపై ఛార్జ్‌షీట్ : సోమువీర్రాజు

వ్యాఖ్యానించారు. సీఎం జగన్ రెడ్డికి జిన్నా అంటే అంత ప్రేమ కేవలం ఓట్ల కోసమేనని ఆరోపించారు. హిందూ వ్యతిరేక విధానాలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోదన్నారు. రాష్ట్రంలో తెలుగు మీడియం రద్దును బీజేపీ వ్యతిరేకిస్తోందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అమరావతి పైన కొందరు ప్రశ్నిస్తున్నారని..తమ వైఖరి చాలా స్పష్టంగా ఉందని చెప్పారు.

తాము ఏ పార్టీతోనూ ఉండాల్సిన అవసరం లేదని..ప్రజలతో మాత్రమే ఉంటామన్నారు. అమరావతిలోనే రాజధాని ఉండాలనే రూ 2500 కోట్లు కేంద్రం ఇచ్చిందని గుర్తు చేసారు. అక్కడే ఆర్టీసి, నాబార్డు కార్యాలయాలకు స్థలాలు తీసుకున్నట్లు వివరించారు. అమరావతి కట్టే దమ్ములేని వాళ్లు తమ పైన మాట్లాడుతున్నారని వీర్రాజు ఫైర్ అయ్యారు.

ఏపీ హైకోర్టుకు కీలక సూచనలు చేసిన సుప్రీంకోర్టు

గైడ్ లైన్స్ ను తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుందని పేర్కొంది. బహిరంగ సభలు, ర్యాలీలను నిర్వహించే సమయంలో పోలీసులు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వాహకులు సమయ పాలనను ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. దీనిపైలిఖితపూరక హామీని పోలీసులకు ఇవ్వాల్సి ఉంటుంది. సభను ఎందుకు నిర్వహించాల్సి వచ్చిందనేది స్పష్టం చేయాలి.

ఈ జీఓను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష పార్టీల నేతలు తొలుత ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. మాజీమంత్రి కొల్లు రవీంద్ర, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. 1861 పోలీస్ యాక్ట్‌లోని 30వ సెక్షన్‌కు విరుద్ధంగా ఉందని వాదించారు. వాదనలను విన్న తరువాత హైకోర్టు ఈ జీఓను సస్పెండ్ చేసింది. జనవరి 24వ తేదీ వరకు సస్పెండ్ చేసినప్పటికీ- అది ఇంకా కొనసాగుతోంది.

దీనితో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సస్పెన్షన్‌ను ఎత్తివేసాలని అభ్యర్థించింది. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని ధర్మాసనం ఇవ్వాళ విచారణ చేపట్టింది. వాడోవాదాలను ఆలకించింది. ఈ జీవో నెంబర్ 1పై త్వరగా విచారణ ముగించాలంటూ ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్‌కు సుప్రీంకోర్టు సూచించింది.

ముస్లిం మత గురువులకు గౌరవ వేతనంపై కరీమ్ హర్షం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ముస్లిం మత గురువులకు ఇస్తానన్న గౌరవ వేతనం సకాలంలో నేరుగా ఆయా గురువుల బ్యాంకు అకౌంటుకు జమచేసి ఇచ్చిన మాట నిలుపుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డికి కాకినాడ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కరీం కృతజ్ఞతలు తెలిపారు.ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని. ఖురాన్ బోధించే ఇమామ్ లకు, మౌజర్లకి,గురువులకు గౌరవ వేతనం అందజేస్తానని ఇచ్చిన హామీను అక్షరాల నిజం చేసి చూపించిన ఘనత కేవలం వై ఎస్.జగన్ మోహన్ రెడ్డిదే అన్నారు.అయితే కొంతమంది ముస్లిం సోదరులు తమ తమ బ్యాంకు అకౌంటును పరిశీలించి నగదు పడిన అంశాన్ని తెలుసుకోవాలని కరీం సూచించారు.ఒక వేళ ఎవరికైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే వక్ఫ్ బోర్డు కార్యాలయానికి వెళ్లి తమకు గౌరవ వేతనం బ్యాంక్ అకౌంట్ కి జమకాలేదని తెలిపితే అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటారని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కరీమ్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ సెక్రటరీ, వక్ఫ్ బోర్డు డైరెక్టర్లు ఉన్నారు.

ఈనెల 29 వరకు మా నమ్మకం నువ్వే జగన్ పాడిగింపు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రజల్లో అపూర్వమైన స్పందన లభిస్తున్న సందర్భంగా ఈనెల 29 వరకు ఈ కార్యక్రమాన్ని పొడిగిస్తున్నట్లు వైసిపి అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు తెలిపారు. సోమవారం స్థానిక రింగ్ రోడ్డులోనున్న వైసీపీ కార్యాలయంలో వైకాపా నియోజకవర్గం నేతలు పత్రిక విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ఈ సందర్భంగా జానకిరామరాజు మాట్లాడుతూ ఈనెల ఏడో తేదీన ప్రారంభించిన మా భవిష్యత్తు నువ్వే జగన్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యుడు మంత్రి అమర్నాథ్ తో సహా పార్టీ నేతలు అనకాపల్లి నియోజకవర్గంలో 75% ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా జగన్ పాలన జనగుజకంగా జరుగుతుందని ప్రజలు ప్రభుత్వానికి మద్దతు తెలిపారు అన్నారు. శత శాతం ప్రజల అభిప్రాయాలను సేకరించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని పొడిగించామన్నారు. అనకాపల్లి ఎంపిపి గొర్లి సూరిబాబు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు అర్హులైన అందరికీ అందడంతో ప్రజలు ఏ ఊరు వెళ్ళిన ఆదరిస్తున్నారని అన్నారు. ఇంతవరకు రాష్ట్రంలో కోటి కుటుంబాలకు గాను 69 లక్షల కుటుంబాలు జగన్మోహన్ రెడ్డికి మిస్ కాల్ ఇచ్చి తమ మద్దతు తెలిపారు అన్నారు. పూర్తిస్థాయిలో జగన్ ప్రభుత్వం పట్ల ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని పొడిగించారన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా కానుక, ఆసరా వంటి అనేక పథకాలు అవినీతి రహితంగా ప్రజలకు అందజేయడం జరిగింది అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థ వలన సకాలంలో పెన్షన్లు అందజేయడమే కాకుండా అవినీతి రహితంగా పథకాల అమలు జరుగుతున్నాయి అనే భావన ప్రజలు వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలు సంక్షేమ పథకాలు అమలులో అవినీతికి పాల్పడ్డారన్నారు. సీనియర్ నేత కొణతాల మురళీకృష్ణ మాట్లాడుతూ మంత్రి అమర్నాథ్ నేతృత్వంలో నియోజవర్గంలోని పార్టీ నేతలు అనకాపల్లిలో పట్టణంలోని జీవీఎంసీ కార్పొరేటర్లు మా భవిష్యత్తు నువ్వే జగన్ కార్యక్రమంలో ముమ్మరంగా పాల్గొని ప్రజాభిప్రాయాలను సేకరించరన్నారు. సంక్షేమ ప్రదాత జగన్ పట్ల ప్రజలకు ఉన్న అభిమానంతో తమను ఎంతో ఆదరిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో జగన్కు తమ మద్దతు ఉంటుందని భరోసా ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కలగా గున్నయ్య నాయుడు, జాజుల రమేష్, గైపూరి రాజు, కోన ఉమా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో ఓటర్ల ధృవీకరణ కార్యక్రమం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జగన్ రెడ్డి అవినీతి అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయారని, అధికారం కోసం జగన్ రెడ్డి చేసిన పాపాలే జగన్ రెడ్డిని చర్లపల్లి జైలుకి పంపుతాయిని, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పదంలో ప్రయాణించాలంటే సైకో పాలను పోయి తెలుగుదేశం పార్టీ పాలన రావాలని ప్రజలు కొరుకుంటున్నారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.

కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం నియోజవర్గ ఇన్చార్జ్ వనమాడి కొండబాబు అధ్యక్షతన ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్, ITDP, సైట్ టైం స్ట్రాటజీ, సోషల్ మీడియా తదితర అంశాలపై కాకినాడ సిటీ నియోజకవర్గ కన్వీనర్, యూనిట్, బూత్ కన్వీనర్ లకు ఇంటగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమానికి విశిష్టకులుగా సాయి దత్త, శివశంకర్, దినేష్ వర్మ, హాజరై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మాట్లాడుతూ అధికారం కోసం సొంత బాబాయిని హత్య చేయించి, కోడి కత్తి డ్రామా నడిపించి అధికారంలోకి వచ్చిన పార్టీ వైసీపీ పార్టీ ఆని, అధికారం కోసం జగన్ రెడ్డి చేసిన పాపాలతో నేడు మరల జగన్ రెడ్డిని చర్లపల్లి జైలుకి సాగనంపడానికి సిద్ధంగా ఉన్నాయని, వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో విసిగివేసారి పోయిన రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రంలో అభివృద్ధి, పరిపాలన గాడిలో పెట్టటం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు గర్వపడే విధంగా ఉండాలంటే చంద్రబాబు నాయుడు గారుంతోనే సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని, కాబట్టి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడానికి కృషి చేయాలని, ప్రతి క్లస్టర్, యూనిట్, డివిజన్ కమిటీలు, మరియు బూతు కన్వీనర్లు అందరూ కష్టపడి పని చేసి, వైసిపి ప్రభుత్వ అవినీతి అరాచక పాలనను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లాలని, వైసిపి ప్రభుత్వం అవినీతి పరిపాలనను సోషల్ మీడియా పరంగా ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గ్రంధి నారాయణరావు, గదులు సాయిబాబా, నృసింహదేవర విశ్వనాధం, తాజుద్దీన్, కలగా శివరాణి, బచ్చు శేఖర్, అమన్ జైన్, పైలా రామకృష్ణ, ఎంఏ ఖాన్, Sk రహీమ్, ఎం.డీ అన్వర్, చిక్కాల సత్యవతి, మల్లిపూడి దీపిక, మీసాల సునీత, అంబటి క్రాంతి, పలివెల రవి, ఉమ్మిడి బాలాజీ, బంగారు సత్యనారాయణ, గుజ్జు లక్ష్మణరావు, అంబటి చిన్న, హెూతా రవి, పిల్ల లక్ష్మీ ప్రసన్న, నాగ కుమారి, పంతాడి రాజు, రేకాడి లోవరాజు, చింతలపూడి రవి, గెడ్డం పూర్ణ, గుత్తుల రమణ, చింతా పేర్రాజు, పసుపులేటి వెంకటేశ్వరరావు, తుమ్మల కొండలరావు, పి. శేషగిరిరావు, మేడిశెట్టి చిన్న, పాలిక నాని, GV దుర్గారావు, రామలింగేశ్వరరావు, బలరామ్, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

మంగళవారం 25-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
వైశాఖ మాసం

తిథి : శు. పంచమి ఉ. 09.31
నక్షత్రం : ఆరుద్ర తె. 04.13
వర్జ్యం : ఉ. 11.06 ల 02.47

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

కాకినాడ కలెక్టరేట్‌లో చలివేంద్రం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాగిరెడ్డి వెంకట జయరాం కుమార్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కాకినాడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరు కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని సోమవారం ఉదయం జిల్లా కలెక్టరు డా కృతికా శుక్లా ..కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి తదితరులతో కలిసి ప్రారంభించారు. జిల్లాలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ నిధులు (సీఎస్ఆర్), కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ శాఖల ద్వారా జిల్లాలో దాదాపుగా రెండు వందల పైనే చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఈ చలివేంద్రాన్ని రానున్న 40 రోజులు పాటు ప్రజలకు అందుబాటులో ఉండటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉదయం నుంచి అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలని, చిన్నారులు, వృద్ధులు వడ దెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా పాఠశాలలు ఈ నెల ఆఖరి వరకు ఉంటున్నందున వాటర్ బెల్ కాన్సెప్ట్ తప్పనిసరిగా అమలు అయ్యేవిధంగా ప్రతి గంటకు విద్యార్థులు మంచినీరు తాగే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా పాత్రికేయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గుజరాత్ గాంధీనగర్‌లో ఆరోగ్యమంత్రులతో జి-20 మెడ్‌టెక్ సమావేశాలు

విజయవాడ, (పీఐబీ): జి-20 ఆరోగ్య మంత్రుల సమావేశం తో పాటు 2023 ఆగస్టు నెలలో భారతీయ వైద్య పరికరాల రంగంపై మూడు రోజుల ఇండియా మెడ్‌టెక్ ఎక్స్‌పో, 2023 నిర్వహించడానికి కేంద్ర ఫార్మాస్యూటికల్స్ విభాగం, పరిశ్రమ సంఘాలు సన్నాహాలు ప్రారంభించాయి. జి-20 అధ్యక్ష హోదాలో భారతదేశం వ్యవహరిస్తున్న నేపథ్యంలో భారతదేశ వైద్య పరికరాల తయారీ రంగం శక్తి సామర్థ్యాలు, సాధించిన ప్రగతి, అభివృద్ధి సాధించడానికి గల అవకాశాలను ప్రపంచ దేశాలకు తెలియజేయాలన్న లక్ష్యంతో ఇండియా మెడ్‌టెక్ ఎక్స్‌పో, 2023 ను నిర్వహిస్తున్నారు. గుజరాత్‌లోని గాంధీ నగర్‌లోని హెలిప్యాడ్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు (18-20 ఆగస్టు 2023) వైద్య పరికరాల తయారీ రంగంపై తొలిసారిగా జాతీయ స్థాయి ఎక్స్‌పోను నిర్వహించాలని నిర్ణయించింది. జి-20 ఆరోగ్య మంత్రుల సమావేశం 2023 ఆగస్టు 17-19 మధ్య గాంధీ నగర్‌లో జరగనుంది.

తొలుత ఇండియా మెడ్‌టెక్ ఎక్స్‌పో 2023 ను జనవరిలో నిర్వహించాలని భావించారు. అయితే, పరిశ్రమ వర్గాల నుంచి అందిన సూచన మేరకు జి-20 ఆరోగ్య మంత్రుల సమావేశంతో పాటు ఇండియా మెడ్‌టెక్ ఎక్స్‌పో 2023 ను నిర్వహించాలని నిర్ణయించారు. దీనివల్ల భారతదేశ వైద్య పరికరాల తయారీ రంగం ప్రపంచానికి పరిచయం అవుతుంది. పీఎల్ఐ పథకం, మెడికల్ డివైజెస్ పార్క్ పథకం మొదలైన కార్యక్రమాల ద్వారా వైద్య పరికరాల తయారీ రంగానికి ఫార్మాస్యూటికల్స్ శాఖ సహాయ సహకారాలు అందిస్తోంది.ఆరోగ్య సంరక్షణ రంగం మార్కెట్ లో వైద్య పరికరాల తయారీ రంగం వాటా ఎక్కువగా ఉంది. ప్రస్తుతం వినియోగ వస్తువుల నుంచి ఇంప్లాంట్ చేయగల వైద్య పరికరాలు దేశంలో ఉత్పత్తి అవుతున్నాయి.పీఎల్ఐ పథకం సహకారంతో సిటీ స్కాన్, ఎంఆర్ఐ, లినక్ వంటి అత్యాధునిక వైద్య పరికరాలు దేశంలో తయారు చేస్తున్నారు. ఎక్స్‌పోలో దాదాపు 150 కి పైగా స్టార్టప్‌లు, 275 కి మించి భారతీయ, అంతర్జాతీయ వైద్య పరికరాల సంస్థలు, ఎంఎస్ఎంఈ యూనిట్లు, దాదాపు 50 పరిశోధన సంస్థలు పాల్గొంటాయి. 200 మంది విదేశీ కొనుగోలుదారులు ఉత్పత్తిదారులతో వ్యక్తిగత చర్చలు జరుపుతారు. భారతదేశంలో వైద్య పరికరాల రంగంలో $11 బిలియన్ల వరకు కార్యకలాపాలు జరుగుతున్నాయని అంచనా. వైద్య పరికరాల తయారీ రంగం గత దశాబ్దంలో 10-12% వృద్ధి రేటు సాధించింది. 2030 నాటికి వైద్య పరికరాల తయారీ రంగం $ 50 బిలియన్ల స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. గుజరాత్ లో జరిగే ఎక్స్‌పో ద్వారా ప్రపంచానికి భారతదేశంలో వైద్య పరికరాల తయారీ సంస్థ తెలుస్తుంది. భారతీయ మెడ్‌టెక్ రంగానికి బ్రాండ్ గుర్తింపు కూడా లభిస్తుంది.

సాగునీటి ప్రాజెక్టులపై అంబటి సమీక్ష

విజయనగరం, ఏప్రిల్ 24 : సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న దృఢ సంకల్పంతో ఉన్నామని, రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. విజయనగరం జిల్లాలోని ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తోటపల్లి, తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టులను 2024 నాటికి ఒక కొలిక్కి తెస్తామని అన్నారు. జిల్లా స్థాయిలో ప్రాథమికంగా సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని, త్వరలో సిఎం స్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ప్రాజెక్టులను పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర వెనుకబాటు తనాన్ని రూపుమాపేందుకు, పలసలను నివారించేందుకు ఈ ప్రాజెక్టులు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి ఇప్పటికే ఎకెన్సిలను కూడా ఎంపిక చేయడం జరిగిందని, నిధులు కూడా కేటాయించి, పీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రతిపక్షనేత చంద్రబాబుతో సహా ప్రతీఒక్కరూ రూల్స్ పాటించాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు. బాబుకు రాష్ట్రంలో ఎక్కడైనా సభను నిర్వహించుకొనే స్వేచ్ఛ ఉందని, అయితే ఇరుకు సందుల్లో సభను నిర్వహించి ప్రజల ప్రాణాలు తీయొద్దని కోరారు. చంద్రబాబునాయుడు తన సభలకు జనం రాకపోవడంతో, లేనిపోని తప్పుడు ఆరోపణలు చేస్తూ, ప్రజలను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి విమర్శించారు.

ఐఎఎస్ పర్యటనలు : బొత్స సత్యనారాయణ

తమ శాఖ పరిధిలో ఉన్న 9 మంది ఐఎఎస్ అధికారులు ఇక నుంచి నెలలో రెండు సార్లు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారని, ఈ మేరకు త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. వీరంతా జిల్లాల్లో పర్యటించి, ప్రభుత్వ కార్యక్రమాల అమలుతీరును పరిశీలిస్తారని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన నలుగురు విద్యాశాఖాధికారులను, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ సస్పెండ్ చేయడంపై మంత్రి స్పందించారు. విధులో అలసత్వం కారణంగా తమ శాఖకు చెందిన నలుగురు మోనిటరింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటే, ఉపాధ్యాయులకు ఏవిధమైన నష్టం వాటిల్లిందని ప్రశ్నించారు. ఆగస్టులో జిల్లాకు పాఠ్యపుస్తకాలను పంపిస్తే, ఇప్పటివరకు విద్యార్థులకు పంపిణీ చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యం పేర్కొన్నారు. మరికొద్ది రోజుల్లో విద్యాసంవత్సరం ముగియనుందని, ఇప్పటివరకు పుస్తకాలు ఇవ్వకపోతే విద్యార్థులు ఎలా చదువుతారని ప్రశ్నించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంపై క్రమశిక్షణాచర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ సంఘటనపై విచారణ చేసి తగిన చర్యలు చేపడతామని చెప్పారు. ఉపాధ్యాయులు తమ కుటుంబంలో ఒక భాగమని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవుడూ సిద్ధంగానే ఉన్నామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి జూన్‌లోనే పాఠ్య పుస్తకాలను సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేవిధంగా మన రాష్ట్ర విద్యార్థులను అత్యున్నత విద్యా ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. ఇటీవలే పదో తరగతి పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించామని, త్వరలో ఫలితాలను వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. మీడియా సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జెడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్సి ఇందుకూరి రఘురాజు, ఎంఎల్ఎలు శంబంగి వెంకట చినప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, బడ్డుకొండ అప్పలనాయుడు, కడుబండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
మంగళవారం 25-04-2023

వైశాఖ మాసం ఆరంభం

వైశాఖ మాసానికి మరో పేరు మాధవ మాసం. మాసాలన్నింట్లో వైశాఖమాసం ఉత్తమమైనది. విశేషదానాలకి ఎంతో పుణ్య ప్రదమైన మాసం గా పురాణాలలో చెప్పబడింది.

శ్రీ మహా విష్ణువు కు ప్రీతి కరమైన ఈ వైశాఖ మాసం లో తులసి దళాలతో శ్రీ మహావిష్ణువు ను లక్ష్మీ దేవితో కలిపి పూజించిన వారికి ముక్తి దాయకం. ఈ మాసం లో ఏక భుక్తం, నక్తం అయాచితం గా భుజించడం ఉత్తమం గా చెప్పబడింది. వైశాఖ మాసం దేవతలతో సహా అందరికీ పూజనీయమైనది.

యజ్ఞాలకు, తపస్సులకు పూజాదికాలకు, దాన ధర్మాలకు ఎంతో ఎక్కువ ఫలమిచ్చి శాంతినిచ్చి కోరికలను తీరుస్తుంది.

ఎవరైతే ఈ మాసం లో సూర్యోదయానికి ముందే లేచి స్నానం చేస్తారో, వారికి ఉత్తమగతులు కలుగుతాయి.

ఉదయాన్నే స్నానం చేసి ఎక్కువ నీటి తో రావి చెట్టు మొదళ్ళను తడిపి ప్రదక్షిణాలు చేస్తే పూర్వీకులంతా తరిస్తారు. ఈ మాసం లో శివునికి ధారపాత్ర ద్వారా అభిషేకం జరిగేలా ఏర్పాటు చేయడం శుభ ఫలితాలనిస్తుంది...

మన సంస్కృతి ఉత్కృష్టమైనది. మనకు ఈ ప్రకృతి.. అందులోని చరాచరాలన్ని పూజనీయాలే! అంతేకాకుండా మనం కాలగణనకు ఉపయోగించే తిథులు, నక్షత్రాలు, వారాలు, మాసాలు అన్నీ ఎంతో గొప్పదనాన్ని, ప్రత్యేకతను సంతరించుకున్నటువంటివే,

చాంద్రమానం పాటించే మనకు చైత్రం మొదలుకుని ఫాల్గుణం వరకు పన్నెండు నెలలు ఉన్నాయి, ఒక్కో మాసానికి ఒక్కో ప్రత్యేకత, విశిష్టత ఉన్నాయి.

కార్తీక మాఘమాసాల తర్వాత అంతటి మహత్యాన్ని స్వంతం చేసుకున్న పుణ్యప్రదమైన మాసం వైశాఖం.

ఈ నెలలోనే పూర్ణిమ తిథినాడు విశాఖ నక్షత్రం ఉండడం వల్ల ఈ మాసానికి వైశాఖ మాసం అనే పేరు ఏర్పడింది. ఆధ్యాత్మికత, పవిత్రత, దైవశక్తి ఉన్న నెలల్లో వైశాఖమాసానికి ప్రత్యేక స్థానం ఉంది.

ఇది శ్రీ మహావిష్ణువుకు అత్యంత ప్రీతిపాకరమైన నెల. అందువల్లనే వైశాఖ మాసానికి మాధవమాసం అని పేరు.

అత్యంత పవిత్రమైన మాసంగా పేరుపొందిన వైశాఖమాస మాహాత్మ్యంను పూర్వం శ్రీమహావిష్ణువు స్వయంగా శ్రీమహాలక్ష్మికి వివరించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి.

అత్యంత పవిత్రమైన మాసంగా చెప్పబడుతూ ఉన్న వైశాఖమాసంలో ప్రతి దినమూ పుణ్యదినమే...

అటువంటి ముప్పై పుణ్యదినాలు కలిగిన ఈ మాసంలో ఆచరించాల్సిన విధులు పురాణా గ్రంధాల్లో వివరించబడ్డాయి.

ముఖ్యంగా స్నాన, పూజ, దానధర్మాల వంటి వాటిని ఈ నెలలో ఆచరించడం వల్ల మానవుడికి ఇహలోకంలో సౌఖ్యం, పరలోకంలో మోక్షం సిద్ధిస్తాయని పురాణ కథనం.

వైశాఖమాసంలో నదీ స్నానం ఉత్తమమైనదిగా చెప్పబడింది, అందుకు అవకాశం లేని స్థితిలో గంగ, గోదావరి వంటి పుణ్యనదులను స్మరించుకుంటూ కాలువల్లోగానీ, చెరువులోగాని, బావుల వద్దగానీ అదీ కుదరకపోతే ఇంట్లోనే స్నానం చేయాలి నీటియందు సకల దేవతలు కొలువుతీరి ఉంటారని పురాణాలు చెబుతున్నాయి.

వైశాఖమాసంలో సూర్యుడు మేషరాశిలో సంచరిస్తూ ఉంటాడు. కనుక ఎండలు అధికంగా ఉండి మానవులను ఇబ్బందులను గురిచేస్తూ ఉంటాయి.

కనుక వేడిమినుంచి ఉపసమనం కలిగించేవాటిని దానం ఇవ్వాలనేది శాస్త్రవచనం, నీరు, గొడుగు, విసనకర్ర, పాదరక్షలు వంటివి దానం చేయడం శ్రేష్ఠం.

అట్లే దాహంతో ఉన్నవారికి మంచినీటిని ఇవ్వడం, చలివేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల దేవతానుగ్రహం కలుగుతుంది.

సంధ్యావందనాలు ఆచరించడంతో పాటు శ్రీమహావిష్ణువును తులసీదళాలతో పూజించవలెను.

శ్రీమహావిష్ణువు వైశాఖమాసం మొదలుకొని మూడునెలలపాటూ ఈ భూమి మీద విహరిస్తూ ఉంటాడు.

అతనికి అత్యంత ప్రీతికరమైన తులసీ దళములతో అర్చించడం వల్ల సంతుష్టుడై సకల సౌభాగ్యాలను, సౌఖ్యాన్ని ప్రసాదిస్తాడని చెప్పబడుతున్నది.

జగనన్నే మా భవిష్యత్' దేశ చరిత్రలోనే ఓ రికార్డు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): చరిత్రలోనే రికార్డు అని చోడవరం శాసనసభ్యుడు పార్టీ జిల్లా అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ప్రెస్ మీట్ లో ధర్మశ్రీ మాట్లాడారు. ధర్మశ్రీ మాట్లాడుతూ , వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తరువాత ఇంతవరకు తొంభై ఎనిమిది శాతానికిపైగా నెరవేర్చడం గొప్ప విషయమన్నారు. మ్యానిఫెస్టో ను సీఎం జగన్ భగవద్గీత, ఖురాన్, బైబిల్లాభావిస్తున్నారన్నారు.

మెగా పీపుల్స్ సర్వే ఈనెల 7వ తేదీ ప్రారంభమై దిగ్విజయంగా కొనసాగుతోందన్నారు,

జగనన్నకు మద్దతుగా మిస్డ్ కాల్స్ ఇచ్చారంటే జగనన్నను ప్రజలు ఎంతగా ఆదరిస్తున్నారో అర్థమవుతోందన్నారు. ప్రజల నుంచి వస్తున్న అపూర్వస్పందనతో పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంతో పనిచేసి మా నమ్మకం నువ్వే జగన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నాయన్నారు.

175 స్థానాలను పొందే లక్ష్యంతో పార్టీ క్యాడర్ పనిచేస్తోందన్నారు.వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ 2.50 లక్షల కోట్ల నిధులను ప్రజల ఖాతాలలో నేరుగా జమ చేసిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందని వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ ఏపి క్రికరణం ధర్మశ్రీ గారు అన్నారు .టి డి పి లో జరిగిన మేలును, జగన్ ప్రభుత్వంలో జరిగిన మేలును గడప గడపనందు వివరించడం జరుగుతోందన్నారు. కేవలం వారం రోజుల్లో 7 లక్షల మంది పైనికులు కోటి కుటుంబాలకు చేరువకావడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వంలో జరిగిన మేలును ఇంటింటా వివరించడం జరుగుతొందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను 98 శాతానికిపైగా అమలు చేసిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందన్నారు. కులం, మతం, ప్రాంతం, వర్గం లేకుండా అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలను అందించిన గొప్పదనం జగన్ కు దక్కుతుందన్నారు. జగన్ పాలనలో అర్హులందరికీ పక్కా గృహాలు మంజూరు చేయడం జరుగు తోందన్నారు. వేలాదిగా కొత్త ఉర్దు నిర్మించబడుతున్నాయన్నారు.. 2014 పాలనా కాలంలో టి డి పి చేసిన అభివృద్ధి పైన, జగన్ పాలన లో జరిగిన అభివృద్ధి పనులపైన సెల్ఫీ లు దిగుదామన్నారు. అనవసరంగా ముఖ్యమంత్రి జగన్ పై ప్రతిపక్షాలు బురద జల్లుతున్నాయన్నారు.ప్రజల గుండెల్లో నిలుస్తున్న పార్టీ వైఎస్ఆర్ సిపిప్రజల గుండెల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ నిలుస్తోందని అన్నారు. ద్వాక్రా ఋణమాఫీ చేస్తామని చెప్పి అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాటను చంద్రబాబు నిలబెట్టుకోలేదన్నారు. రూ 27 వేల కోట్ల ద్వాక్రా రుణాలను 4 విడతల్లో మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటికి మూడు విడతలను మాఫీ గా నిధులను సీఎం జగన్ అందించారన్నారు.ఆరోగ్యశ్రీని బలోపేతం చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఫ్యాక్షన్ ను ప్రోత్సహించారన్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని జిల్లాలోని వైఎస్ఆర్ సిపి ఎంఎల్ఎ లు, ప్రజా ప్రతినిధులు,పార్టీ శ్రేణులు సమిష్టి కృషితో విజయవంతం చేస్తామన్నారు.

జాతీయ స్థాయిలో సీఎం జగన్ సంక్షేమ రథసారథిగా గుర్తింపు పొందారన్నారు.మళ్లీ సీఎం జగన్ కావడం తథ్యం రానున్న ఎన్నికల్లో సీఎం గా మళ్లీ జగన్ కావడం తథ్యమని కుట్రలు, కుతంత్రాలకు మూలస్థానం టి డి పి అన్నారు. జగన్ ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోందన్నారు.

డ్వాక్రా రుణాలు అందరూ సద్వినియోగపరచుకోవాలి

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో ఆసరా పథకాన్ని ద్వాక్రా సంఘ సభ్యులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దాసరి సూర్య కుమార్ పరహాలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో కవగుంట గ్రామంలో రామాలయం వద్ద సోమవారం ఏర్పాటుచేసిన ద్వాక్రాసంగ సభ్యుల సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ మాట తప్పని, మడమ తిప్పని, నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, నాడు పాదయాత్రలో ద్వాక్రా మహిళలకు ఇచ్చిన వాగ్దానాన్ని తూచా తప్పకుండా నిలబెట్టుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఆయన కొనియాడారు. కవగుంట గ్రామపంచాయతీలో ఉన్న 22 సంఘాలకు గాను 19 సంఘాలకు వైయస్సార్ ఆసరా పథకం వర్తింప చేసిందన్నారు. ఈ సంఘాలకు గానను 35 లక్షల 87 వేల 75 రూపాయలు రుణమాఫీ జరిగిందని తెలిపారు. దీని ద్వారా 253 మంది ద్వాక్రా మహిళలు లబ్ధి పొందడం జరిగిందన్నారు. మూడవ దఫా గ్రామపంచాయతీకి ఎనిమిది లక్షల 96 వేల 770 రూపాయలు ఆయా సంగాల పొదుపు ఖాతాలలో ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ద్వాక్రా అక్కచెల్లెమ్మల పేరున సున్నా వడ్డీ, ఆసరా, చేయూత, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి , అమ్మఒడి, ఇళ్ళ పట్టాలు, దిశా యాప్, దిశా చట్టం, దిసోపోలీస్ స్టేషన్లను తీసుకువచ్చి మహిళలకు అండగా ఉన్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని ఆయన తెలిపారు. ఇలా పలు రకాల పథకాలన్నీ అక్కా చెల్లెమ్మల పేరుని ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా ఆదుకునే ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక జగన్మోహన్ రెడ్డి అని ఆయన ఎద్దేవా చేశారు .ప్రజల పక్షపాతి అయినా ముఖ్యమంత్రి గారికి రుణపడి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. మహిళలను లక్షాధికారులను చేసి ఆర్థికంగా అభివృద్ధి చేయడమే జ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. అలాగే ద్వాక్రా సంఘ సభ్యులకు ఉన్నతి, స్త్రీ నిధి ,సిఎఎఫ్, మొదలగు పథకాల ద్వారా మరింత లబ్ధి చేకూర్చడం జరుగుతుందని ఆయన . ఈ సందర్భంగా ప్రజలను ఆర్థికంగా ఆదుకునే ముఖ్యమంత్రి కావాలా లేక ఇటువంటి పథకాలు ఇవ్వకుండా ద్వాక్రా అక్కచెల్లెమలను మోసం చేసిన. ముఖ్యమంత్రి కావాలో మీరే నిర్ణయించుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో విపోస్ మహేష్ ,వార్డు మెంబర్లు ,పద్మ ,వర కుమారి , వివిధ సంఘాల లీడర్లు పలువురు పాల్గొన్నారు.

సింహాచలం చందనోత్సవములో ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వ వైఫల్యం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సింహాచలం దేవస్థానంలో 23వ తేదీన చందనోత్సవంలో భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో వైసీపీ ప్రభుత్వం దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ జిల్లా మంత్రికి గుడివాడ అమర్నాథ్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ దేవాలయంలో ఉండి కూడా ఏర్పాట్లు చేయడం పూర్తిగా విఫలం చెందారని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఒక ప్రకటనలో ఘాటుగా విమర్శించారు. గతంలో అప్పన్నస్వామి చందనోత్సవానికి విఐపి లకు 3000 నుండి 5000 వరకు వెయ్యి రూపాయల టికెట్లు కేటాయించే వారిని దానికి ఖిన్నంగా రెండు రోజులు ముందు నుండి 1500, 1000,రూపాయల టికెట్టు బ్యాంకుల ద్వారా విచ్చలవిడిగా అమ్మి వేసి ఆదాయాన్ని సమకూర్చుకున్నారని 7 నుండి 8 కోట్లు ఆదాయం పైనే మంత్రులు దృష్టి ఉన్నారని భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని అడిగిన భక్తులపై మంత్రులు బొత్స, కొట్టు, భక్తులపై ఎదురు దాడి చేశారని నాగ జగదీశ్ అవేదన వ్యక్తపరిచారు. ఇక స్వరూపానంద సరస్వతి వైసీపీ ప్రభుత్వానికి అత్యంత కీలకమైన వ్యక్తిగా అందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ అటువంటి వ్యక్తి సింహాచలం దేవస్థానంలో చందనోత్సవానికి ఏర్పాటు చేయడంలో గతంలో నేనెప్పుడూ చూడలేదని ఇంత దౌర్భాగ్యమైన స్థితి రావడం బాధాకరమని ఆయనే స్వయంగా పత్రికలకు మీడియాకు సమాచారాన్ని ఇచ్చారని, భక్తులకు దర్శనం ఏర్పాటు చేయడం కంటే దేవస్థానం ఆదాయం పైనే మంత్రులకు దృష్టి ఉందని వారికి కావాల్సింది అదేనని స్పష్టమైందని నాగ జగదీష్ అన్నారు. మంత్రులు దేవస్థానాన్ని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకొని వారికి నచ్చినట్లుగా వారి కావల్సిన వారికి దర్శనాలు ఏర్పాటు చేయడంలోనే మునిగిపోయారని, సామాన్య భక్తులకు చుక్కలు చూపించారని, కనీసం అవసరమైన మంచినీరు, పాలు, లేక చంటి బిడ్డ తల్లులు మండుటలో ఇబ్బందులు పడిపోయారని నాగ జగదీశ్ ఆవేదనపరిచారు. దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఉండి కూడా నిర్లక్ష్యం ధోరణితో వ్యవహరించారని, భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ఇది ముమ్మాటికీ ప్రభుత్వం యంత్రాంగం వైఫల్యమైనని నాగ జగదీష్ అన్నారు. వైసీపీ పెద్దలు, ముఖ్యమంత్రి హిందూ వ్యతిరేక విధానాలతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందని గమనించి ఇలా చేశారే తప్ప నిజాయితీ లేదని నాగ జగదీష్ ఘాటుగా విమర్శించారు.

శంకర సాయిరాం ఆధ్వర్యంలో సత్యసాయి ఆరాధన మహోత్సవాలు

గాజువాక, (విశాఖ సమాచారమ్): భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 12 వ ఆరాధన మహోత్సవాలు శ్రీ సత్యసాయి సేవా సమితి పెదగంట్యాడ, శ్రీ సత్య సాయి భజనమండలి వేంపల్ నగర్ ఆధ్వర్యంలో శంకర సాయిరాం పర్యవేక్షణలో వేంపల్ నగర్ సత్యసాయి భవనంలో 12 వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశిష్ట అతిధిలుగా మాజి ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి, 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహాప్రాతుడు తదితరులు పాల్గొని సత్యసాయి బాబాకి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందిని సామాజిక సేవా తత్వరలుగా ముందుకు నడిపిస్తున్న సత్యసాయి ట్రస్ట్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. వంశీరెడ్డి మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి పెదగంట్యాడ, శ్రీ సత్య సాయి భజనమండలి వేంపల్ నగర్ ఆధ్వర్యంలో శంకర సాయిరాం పర్యవేక్షణలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ సంస్థ ద్వారా ఎంతో మంది నారాయణులకు అమృత కలశాలు అందించడం, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఎన్నో వైద్య శిబిరాలు, పేద విద్యార్థులకు ఉచితంగా విద్య, అవసరమైన వస్తువులు అందించడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. అనంతరం 22 నిత్యావసర వస్తువులను సుమారు 70 మందికి అతిధులు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు %చీ% నాయుడు.నూరిబాబు. రవేంద్ర.రామారావు. మానోహర్. శ్రీను.భాస్కర్.బాబురావు.కొండబాబు పాల్గొన్నారు.

దళితులను అన్ని విధాల ఆదుకోవాలని మనవి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దళితులను అన్ని విధాలుగా ఆదుకోవలసిన అవసరం ప్రభుత్వం మీద ఉందని ఆంధ్ర విశ్వ కళా పరిషత్ విచ్చేసినటువంటి పాకిరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు తెలియజేశారు ఉదయం డాక్టర్ ఎం సురేష్ మేనన్ కలుసుకొని ఆంధ్ర రాష్ట్రంలో దళితులకు జరుగుతున్న అన్యాయాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు అదే రకంగా ఎస్సి కార్పొరేషన్ ద్వారా ఇప్పటి వరకే రావలసిన 7వేల కోట్ల రూపాయలు నవరత్నాలకి వినియోగించటాన్ని దళితులు జీర్ణించుకోలేకపోతున్నారని ఈ సందర్భంగా చర్చనుభలలో దళిత సమస్యలపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా కోరారు దళిత వాడల్లో రోడ్లు సాగునీరు సరిగా అందటం లేదని రుణాలు కూడా అందట్లేదని ఉపాధి కరువైందని జీవనోపాధి కూడా అంతంత మాత్రమే ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు దృష్టికి తీసుకువచ్చారు అందరికీ తగిన న్యాయం జరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా కోరారు.

విద్యుత్ సమస్యలు ఎప్పటికి తీరేనో

రావికమతం, (విశాఖ సమాచారమ్): విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సమస్యలు ఎప్పుడు తీరేను అని సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీల ప్రజా ప్రతినిధులు, ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. మేజర్ పంచాయతీ మేడివాడ లో తరచు .ట్రాన్స్ఫార్మర్లు డామేజ్, లో వోల్టేజ్ సమస్యలతో మేడివాడ గ్రామపంచాయతీ ప్రజలు చీకట్లో అలముతున్నారు .అయితే ఇటీవల నర్సీపట్నం డిఇ సురేష్ బాబు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేయడంతో ప్రజలు కొంత శాంతించారు .అలాగే పొన్నవోలు పంచాయతీలో విద్యుత్ సమస్యల పైన పలుమార్లు గ్రామ సర్పంచ్ విరోతి రాజారావు వ్యక్తిగతంగాను, సర్వసభ్య సమావేశంలోను పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కవగుంట పంచాయతీ శివారు బుడ్డి బంద గ్రామంలో ఉన్న ఒకే ఒక ట్రాన్స్ఫార్మర్ డైరెక్టే అవడంతో ఏధిలైన్లుకు బల్బులు వేయడం వీలపడలేదు. ఆఫ్ అండ్ ఆన్ పరిస్థితి లేకపోవడం దీనికి కారణమని గ్రామస్తులు పలువురు తెలియజేస్తున్నారు . అలాగే ఎమర్జెన్సీ పరిస్థితి వచ్చినప్పుడు కూడా ఆఫ్ చేసే పరిస్థితి లేనందున పలు ప్రమాదాలు దారితీసే పరిస్థితి నెలకొంది .అలాగే కవగుంట గ్రామంలో పలు గృహాల గోడల పైన విద్యుత్తు వైర్లు పూర్తిగా పడి ఉండటం దాని పైన పలుమార్లు ఫిర్యాదు చేయడం సంబంధిత అధికారులు మాకు కొన్ని బూటకపు కబుర్లు చెప్పి సమస్యను దాటవేసుకోవడం మొదలగు పరిస్థితి నెలకొంది అని కల్వకుంట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇదే పరిస్థితి మండలంలో అనేక గ్రామాల్లో అధికంగా ఉన్నాయి .వీటిని అరికట్టే నాధులు వీటి పరిష్కారానికి కృషి చేసే అధికారులు, ప్రజా పతినిధులు కరువయ్యారని పలువురు మండల ప్రజలు ఆరోపణ చేస్తున్నారు. అయితే ప్రభుత్వ అధికారులు లోపమా! లేక ప్రభుత్వ అధికారులు లాభమా! అన్న ప్రశ్నగా మారింది . కాబట్టి ఇప్పటికైనా అధికారులు తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి చేసి, గ్రామాలలో సమస్యలను తొలగించి, గ్రామ ప్రజలకు సహాయపడాలని పలువురు ప్రజా ప్రతినిధులు ప్రజలు కోరుతున్నారు.

లక్ష్మీ గణపతి ఆలయ వార్షికోత్సవ సందర్భంగా అన్నదానం

గాజువాక, (విశాఖ సమాచారమ్): 61 వ వార్డు మరియు 62వ వార్డు గల లక్ష్మీ గణపతి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా భారీ అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్న మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే గణబాబు 61 వ వార్డు అధ్యక్షుడు మద్ద సోమేష్ ప్రధాన కార్యదర్శి జయశంకర్ 62వ వార్డు అధ్యక్షులు మద్ద మాలనాయుడు కే ధర్మ చైతన్య శ్రీధర్ మరియు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పల్లెల ప్రగతే ధ్యేయంగా ప్రభుత్వ పాలన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పల్లెలను ప్రగతి పథకంలో నడిపించే దిశగానే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగుతోందని అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బిళెట్టి వరహా సత్యవతి అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పంచాయతీల సర్పంచులు, అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో సర్పంచులు ముందుగా వారి వారి అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం ఎంపీపీ సూరిబాబు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. కొందరు వ్యక్తులకు మాత్రమే పరిమితం చేయకుండా పల్లె వాసుల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా... అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. పుట్టిన బిడ్డ దగ్గర నుంచి పండు ముసలి వరకు వివిధ సంక్షేమ పథకాల రూపంలో పల్లె ప్రజలు ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లలకు, గర్భిణీలకు ఐసిడిఎస్ ద్వారానూ... పిల్లల విద్యాభివృద్ధి లక్ష్యంగా నాడు నేడు ద్వారా పాఠశాల విద్యలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిందని చెప్పారు. నూతన పాఠశాల నిర్మాణం, ఇక రియంబర్స్మెంట్ కింద జగనన్న విద్యా కనుక, జగనన్న విద్యా దీవెన అందిస్తున్నట్లు అన్నారు. గ్రామాల్లో అక్కా చెల్లెలు పొదుపు చేసుకున్న డబ్బుల ద్వారా అధిక అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ఏర్పాటు చేసుకున్న ద్వాక్రా సంఘాల రుణాలను ఈ ప్రభుత్వం దశలవారీగా రద్దు చేస్తుందని ప్రభుత్వమే వాటిల్ని చెల్లిస్తుందని ఇప్పటికి మూడు దాపాలుగా చెల్లించిందని తెలిపారు. ఇక గ్రామీణ వాసులందరికీ కూడా స్వచ్ఛమైన జలాలు అందించాలని ఉద్దేశంతో ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసే కార్యక్రమాలను చురుకుగా చేపట్టిందని చెప్పారు. ప్రజల వద్దకే పాలన నినాదంతో వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని గ్రామస్తులు వైద్యం కోసం సదూర ప్రాంతాలకు వెళ్లకుండా వెల్ నెస్ సెంటర్లు, రైతులు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఇవన్నీ కూడా పల్లెవాసులకు సదుపాయాలు కల్పించాలని ఉద్దేశంతోనే తీసుకొచ్చిందని చెప్పారు. వెల్ నెస్ సెంటర్ల నిర్మాణం పూర్తయితే గ్రామీణ వాసులు పట్టణాలకు వైద్యం కోసం వెళ్లాల్సిన అవసరం ఉండదు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గృహ సదుపాయం కల్పించాలని ఉద్దేశంతో కాలనీలకు కాలనీలే ఈ ప్రభుత్వం జగనన్న కాలనీ పేరిట నిర్మిస్తుందని అన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ పంచాయతీలుగా నిలిచిన సర్పంచ్ లను ఎంపీపీ గొర్లి సన్మానించారు. ఎమెన్ ఫ్రెండ్లీ పంచాయతీగా నిలిచిన మార్టూరును అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బి శెట్టి వరహా సత్యవతి ,వైస్ ఎంపీపీ అయితా ఆనందం రాము ఎంపీడీవో కే ధర్మారావు,పంచాయతీరాజ్ డిఇ ప్రాజెక్ట్ ఎల్ ఎల్ సత్యనారాయణ, మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు ,గ్రామ కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.

సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం చేసుకున్న అక్షయపాత్ర చైర్మన్ శ్రీమన్ మధుపండిత దాసులు

సింహాచలం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఆరాధ్య దైవమైన శ్రీ వరహా లక్ష్మి నరసింహుని నిజరూప దర్శనం జన్మధన్యం... ఈ రోజు ఉదయం 3 గంటలకు సాంప్రదాయబద్ధముగా నిర్వహించిన తొలిపూజలలో పూజ్యులు శ్రీమన్ మధుపండిత దాస స్వామిజీ (పద్మశ్రీ అవార్డు గ్రహీత) - అక్షయపాత్ర ఫౌండేషన్ చైర్మన్ మరియు ఇస్కాన్ బెంగళూరు అధ్యక్షులు పాల్గొన్నారు. ఆలయ ఆనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు గారు మరియు ఆలయ సిబ్బంది వీరిని గౌరవ సత్కారములతో స్వాగతం పలికారు.

దర్శనానంతరం స్వామి వారి శేష వస్త్రములు మరియు ప్రసాదమును వీరికి అందచేశారు.

అనంతరం, వీరు చందనోత్సవ సందర్భముగా స్వామిని దర్శించే అసంఖ్యమైన భక్తులకు హరికృష్ణ మూమెంట్-విశాఖపట్నం వారు చేసిన చల్లటి పానకం వితరణ కార్యక్రమమును ప్రారంభించారు.

ఇంతటి గొప్ప వేడుకలలో పాల్గొన్నందుకు మరియు మనోహరమైన స్వామి వారి దర్శనము జరిగినందుకు స్వామిజీ హర్షం వ్యక్తం చేశారు.

నడుపూరు స్కూల్లో సామాజిక తనిఖీ ట్రైనింగ్ కార్యక్రమం

గాజువాక, (విశాఖ సమాచారమ్): రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ఒకరోజు సామాజిక తనిఖీ ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పెదగంట్యాడ మండలం నడిపూరు హైస్కూల్ వద్ద ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు సమాజానికి మధ్య పాఠశాల అభివృద్ధికి సంబంధించి ఒక ప్రణాళికను తయారు చేసుకోవడంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల తల్లిదండ్రుల కమిటీ గ్రామ పెద్దలు అందరి భాగస్వామ్యంతో ఈ పాఠశాలలు అభివృద్ధి కోసం ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు దానిలో భాగంగా పెద్దగంట్యాడ ఎంఈఓ పైడిమ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్స్ గా వరహాల దొర చింతల అగ్రహారం పాఠశాల మరియు శ్రీధర్ ఉన్నత పాఠశాల నరవ వ్యవహరించినారు సీఎంఓ శిరీష , ఏపీవో అప్పలనాయుడు పర్యవేక్షించినారు.. ఈ కార్యక్రమంలో గంగవరం ఇన్సైంపేట నడిపూరు క్లస్టర్ నుండి అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎంబిఎస్ కోఆర్డినేటర్లు సీఆర్పీ తదితర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్ప్రేయింగ్ పై దృష్టి సారించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో మలేరియా వ్యాప్తి జరగకుండా స్ప్రేయింగ్ పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సోమ వారం సమీక్షించారు. మే, జూన్, జూలై నెలలలో స్ప్రేయింగ్ జరగాలని ఆయన అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, పంచాయతీ, స్వయం సహాయక సంఘాలు తదితర విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. నిర్దేశిత గ్రామాల్లో ప్రతి ఇంటా బయటా మొత్తం స్ప్రేయింగ్ చేయాలని ఆయన స్పష్టం చేశారు. స్ప్రేయింగ్ ను తీవ్రంగా పరిగణించాలని ఆయన ఆదేశించారు. స్ప్రేయింగ్ సక్రమంగా జరగకపోతే మలేరియా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, అటువంటి పరిస్థితి జిల్లాలో తలెత్తరాదని ఆయన అన్నారు. జిల్లా అధికారులు తమ శాఖకు సంబంధించిన అన్ని విషయాలు స్పష్టంగా సమీక్షించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, మార్గదర్శకాలు ఎక్కడా లోపాలు లేకుండా అమలు చేయాలని ఆయన అన్నారు. జిల్లా అధికారుల స్థాయిలో పరిష్కారంకాని సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టిలో పెట్టాలని ఆయన సూచించారు. వై.ఎస్.ఆర్ యంత్ర సేవా కేంద్రాల (కస్టమ్ హైర్ కేంద్రాలు) ఏర్పాటుపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. జల జీవన్ మిషన్ పనులు, క్రాప్ కార్యక్రమం పనులు త్వరగా పూర్తి చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. ప్రధాన మంత్రి జన ఔషధి కార్యక్రమం వివరాలు అప్ డేట్ చేయడం, 6 నంవత్సరాల లోపు పిల్లల ఆధార్ అప్ డేట్ చేయడంలో అశ్రద్ధ వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విద్యుత్ అంతరాయం కలుగకుండా జనరేటర్ సపోర్ట్ ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, దానిని విధిగా పాటించాలని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ విభాగాన్ని పర్యవేక్షించుటకు ప్రత్యేకంగా ఒక వ్యక్తిని బాధ్యుడుగా పెట్టాలని ఆయన ఆదేశించారు. లిఖసుపత్రులను తనిఖీ చేయాలి.

వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు, సబ్ కలెక్టర్ తరహా తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రుల్లో అన్ని పరికరాలు వినియోగంలో ఉన్నది లేనిది పరిశీలించాలని ఆయన అన్నారు. అల్ట్రా స్కానింగ్ కొన్ని చోట్ల ప్రింట్ రావడం లేదని వాటిని పునరుద్ధరణ చేయాలని ఆయన పేర్కొన్నారు. బేబీ వార్మర్ ల పనితీరు చూడాలని, పనిచేయకపోతే వాటిని తక్షణం మరమ్మతులు చేయించాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు ఇన్ ఛార్జ్ జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన నూకాంబిక ఆలయం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆదివారం కావడంతో అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని ముడువులో మొక్కుబడులు తెచ్చుకొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణతో పాటు ఆలయం చుట్టుపక్కల తోటల్లో భక్తులు వంటలు చేసుకుని కుటుంబ సమేతంగా అమ్మవారి ప్రసాదం స్వీకరించి అమ్మవారిని దర్శించుకున్నారు అమ్మవారికి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు, బాలింతలకు ఆలయం వద్ద పిల్లలకు పాలిచ్చేందుకు ప్రత్యేకంగా ఒక గది తయారు చేశారు. విశాఖ ఫైనాన్స్ వారు ఆలయానికి వచ్చే భక్తుల కోసం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో బందారు ప్రసాద్ పర్యవేక్షించారు అనకాపల్లి టౌన్ సిఐ మోహన్ రావు ఆధ్వర్యంలో ఆలయం వద్ద గట్టి పోలీస్ ఏర్పాటు చేశారు.

ముత్యాలమ్మ పాలెం లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

పరవాడ,(విశాఖ సమాచారమ్): జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం సచివాలయం లో సోమవారం సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు ,రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు చింతకాయల ముత్యాలు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకోమ్మలు అని పూజ్యులు బాపూజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం గ్రామ పంచాయతీల ద్వారా సాధ్యం మని అందుకు , రాష్ట్ర ప్రభుత్వం ,కేంద్రం ప్రభుత్వం ద్వారా రావలసిన పంచాయతీ ల నిధులు గ్రామ పంచాయతీలకు బదిలీ చేస్తే గ్రామాలలో అభివృద్ధి వేగంగా జరుగుతాది పంచాయతీ లకు రావలసిన నిధులు విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో తిక్కవానిపాలెం సర్పంచ్ చేవల మనేని ,పంచాయతీ కార్యదర్శి సోమినాయుడు ,మాజీ ఎంపీటీసి చింతకాయల అమ్మోరు, మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు కణితి చినసోమేశ్వరరావు, సచివాలయం సిబ్బంది ,గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుని కలసిన కేఎన్ఆర్

గాజువాక, (విశాఖ సమాచారమ్): గుంటూరు జిల్లాలో బీజేపి రాష్ట్ర స్థాయి సమావేశం యార్పుటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు మర్యాదపూర్వకంగా కలసిన విశాఖ జిల్లా గాజువాక ,పెందుర్తి ,భీమిలి ,విశాఖ తూర్పు ,దక్షిణ ,పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ నూతన కన్వీనర్లు డా.కరణంరెడ్డి నరసింగరావు, గొర్లి. రామునాయుడు, కంటుభుక్త. రామానాయుడు, కొప్పల. రాంకుమార్, సురేసుబాబు, దాడి.రమేష్ కలిసి పలు విషయాలపై చర్చించారు.ఈ సందర్భంగ కారణం రెడ్డి నరసింగరావు మాట్లాడుతూ తమను గుర్తించి తమకు నియోజకవర్గ కన్వీనర్లుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుకి ధన్యవాదాలు తెలిపి సాలువాతో సత్కరించారు. 2024 లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని సోము వీర్రాజు చెప్పారని తెలియపరిచారు.

Flu Alert H3N2 ఇన్ఫ్లూయెంజా



- కోవిడ్-19లాగా ఉంటుంది.
- ప్రస్తుతం ఇండియాలో ఎక్కువగా ఉంది. ఇన్ఫ్లూయంజా-ఎ సబ్‌టైప్ H3N2

లక్షణాలు

- గొంతునొప్పి
- జ్వరం 3-5 రోజులు
- దగ్గు 3 వారాలు
- ఆయాసం (కొద్దిమందిలో)
- చలి, వాంతులు, ముక్కుకారడం, తుమ్ములు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసినవి :

- హ్యాండ్‌వాష్
- ఫేస్‌మాస్క్
- గుంపులకు దూరంగా ఉండాలి.
- తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలి
- ఎక్కువ నీరు తాగాలి.
- జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉంటే పారాసెటమాల్ ట్యాబ్లెట్లు వేసుకోవాలి.

చేయకూడనివి

- షేక్‌హ్యాండ్ ఇవ్వరాదు.
- పబ్లిక్‌లో ఉమ్మివేయరాదు.
- యాంటిబయాటిక్స్ & మెడిసిన్ డాక్టర్‌ని సంప్రదించిన తర్వాత తీసుకోవాలి.

జాగ్రత్తలు తీసుకుందాం... ఆరోగ్యంగా ఉందాం...

జనవిజ్ఞాన వేదిక (ఆం.ప్ర) - ప్రొద్దుటూరు
ఫోన్స్:9705432038, 7000164898, 8885834586

1 కోటి కుటుంబాలు పాల్గొన్న "జగనన్నే మా భవిష్యత్తు"

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గంలో 90% పైగా రైల్వేలో పాల్గొన్న కుటుంబాలు - మెగా పీపుల్ సర్వేలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలోనిలిచింది."జగనన్నే మా భవిష్యత్తు" మెగా పీపుల్ సర్వేను నియోజకవర్గంలో అత్యంత విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు అభినందనలు తెలియజేసిన పార్టీ పరిశీలకులు శ్రీమతి శోభా హైమావతి వైఎస్సార్ సీపీ ఏప్రిల్ 7వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల సచివాలయాల్లో "జగనన్నే మా భవిష్యత్తు" పేరుతో మెగా పీపుల్స్ సర్వేను ప్రారంభించిన విశయం అందరికీ తెలిసినదే. ఈ కార్యక్రమంలో 7 లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలు తమ మరియు వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తున్నారనే అంశంపై వారి అభిప్రాయాలను ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేయడం జరుగుతుంది. ఈ మెగా పీపుల్స్ సర్వే కార్యక్రమానికి సంబంధించిన కీలక అంశాలు.. మధ్యంతర ఫలితాల నివేదికను మీడియా ముఖంగా వెల్లడిస్తున్నాం అని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సోమవారం నాడు పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో గల వెంకటేశ్వర కళ్యాణ మండపంలో పార్టీ పరిశీలకులు శ్రీమతి శోభా హైమావతి గారితో కలిసి పార్వతీపురం ఆర్డిఓ, రూరల్ సచివాలయం కన్వీనర్లు, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకుల సమక్షంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మెగా సర్వేలో వస్తున్న ఫలితాలు ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తున్నాయి అని!, జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వేలోని తొలి 15 రోజుల్లోనే 61 కోటి కుటుంబాలులి పాల్గొనగా, సీఎం జగనన్న పాలనకు మద్దతుగా 79 లక్షలకు పైగా మిస్డ్ కాల్స్ వచ్చాయి అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ మెగా సర్వేలో భాగంగా మన నియోజకవర్గంలో మేము ఇంత వరకు 90% పైబడి కుటుంబాలను అనగా 75వేల కుటుంబాలలో 67వేల కుటుంబాలను సందర్శించాము అని, రాబోయే రెండు రోజుల్లో మిగిలిన 10% కుటుంబాలను కూడా సందర్శించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం అని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 1.65 కోట్ల కుటుంబాలను 100 శాతం కుటుంబాలను సందర్శించడమే వైఎస్సార్ సీపీ లక్ష్యం అని మీడియా సమావేశంలో ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ పార్టీ పరిశీలకులు శ్రీమతి శోభా హైమావతి మాట్లాడుతూ కుల, మత, వర్గ, వివక్ష లేకుండా ప్రతిపక్షాలు బలంగా ఉన్నాయని భావించే ప్రాంతాలపై దృష్టి సారించి, సీఎం జగనన్న పాలనలో అక్కడి ప్రజలకు జరిగిన మంచిని వివరించాలనే ఉద్దేశ్యంతో వైఎస్సార్ సీపీ ముందుకు వెళుతోంది అని ఆ క్రమంలో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత విజయవంతం అయినది అని అలానే మన పార్వతీపురం నియోజకవర్గంలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం ఎమ్మెల్యే గారి సారధ్యంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేసిన ప్రతి ఒక్క వైసీపీ శ్రేణులు అందరికీ కూడా అభినందనలు తెలియజేస్తున్నానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు మెగా సర్వేలో వచ్చిన అద్భుత ఫలితాలు.. ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందన గురించి మీకు తెలియ జేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది అని, సీఎం జగనన్నపై ప్రజలకు ఉన్న నమ్మకం మాటల్తో చెప్పలేనిది అన్నారు. ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది. మీలోని ప్రతి ఒక్కరూ ఏదైనా సచివాలయాన్ని సందర్శించి, కార్యక్రమం జరుగుతున్న తీరు దానికి ప్రజల నుంచి వచ్చే ప్రతిస్పందనను స్వయంగా చూడమని ఆహ్వానిస్తున్నాం అని ఎమ్మెల్యే మీడియా మిత్రులకు ఆహ్వానం పలికారు.ఈ మెగా పీపుల్స్ సర్వేకు క్షేత్రస్థాయిలో వస్తున్న స్పందనతో ప్రతిపక్షాలు ఉలిక్కి పడుతున్నాయి అని ప్రతిపక్షాలు బలంగా ఉన్న కొన్ని నియోజకవర్గాల్లో ప్రజలకు అందుతున్న లబ్ధిని వివరిస్తూ.. మెగా సర్వేలో ముందుకు సాగుతూ వైఎస్సార్ సీపీ చూపుతున్న సానుకూల ధోరణతో ప్రతిపక్ష పార్టీ నిద్రలేని రాత్రులను గడుపుతోంది అని తెలిపారు. మనం ప్రజల ఇళ్లను నేరుగా సందర్శించి వారితో వ్యక్తిగతంగామాట్లాడినప్పుడు మాత్రమే లినిజమైన అభివృద్ధిలి అంటే ఏంటో మాదగలం అని. ప్రస్తుతం వైఎస్సార్ సీపీ కార్యకర్త నుంచి నాయకుల వరకు దీన్ని ఆస్వాదిస్తున్నారు అన్నారు.ప్రతి నెలా 1వ తేదీన పింఛను పొందుతున్న వృద్ధుల ఆశీస్సుల్లో ఇది కనిపిస్తుంది. అమ్మ ఒడి కృతజ్ఞతతో పిల్లలను బడికి పంపుతున్న తల్లుల చిరునవ్వుల్లో ఇది కనిపిస్తుంది. తమ వ్యాపారాలను విస్తరించుకునేందుకు

సీఎం జగనన్న సారథ్యంలో ఆర్థిక సాయం అందుకున్న వ్యాపారుల ఆత్మవిశ్వాసంలో ఇది కనిపిస్తుంది. జగన్ ప్రభుత్వ విదేశీ దీవెన పథకం కింద విదేశాల్లో డిగ్రీ పట్టా పొందే అవకాశం యువతరం కళ్లలో ఇది కనిపిస్తోంది. సొంతింటి కలను బాధ్యతగా భావించి పేద ప్రజల కోసం ప్రభుత్వం నెరవేరుస్తున్నప్పుడు నిజమైన అభివృద్ధిఅంటే ఏమిటో మీకు అర్థమవుతుంది. ఇదే నిజమైన అభివృద్ధి అని, కుల, వర్గ, రాజకీయాలకు అతీతంగా 79 లక్షలకు పైగా మిస్డ్ కాల్స్ ఇవ్వడం ద్వారా ప్రజలు సీఎం జగనన్న పై తమ విశ్వాసం వ్యక్తం చేశారు అన్నారు.నవరత్నాల హామీలను 98 శాతం నెరవేర్చిన సీఎం జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి ప్రజలు పెద్ద సంఖ్యలో ముందుకు రానున్నారు అని. వైఎస్సార్ సీపీ ప్రతిష్ఠాత్మక ఈ మెగా సర్వే మరియు క్షేత్ర స్థాయి పర్యటనల తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమ, వారి పిల్లల భవిష్యత్తు కోసం విశ్వసించే ఏకైక వ్యక్తి సీఎం జగన్ అని తేటతెల్లం కానుంది అని సమావేశంలో తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలిసి జగనన్న భవిష్యత్తు మా కోసం మా పిల్లల భవిష్యత్తు కోసం జగన్ నాయకత్వాన్నే పూర్తిగా నమ్ముతున్నామని తెలుపుతూ పెద్ద యెత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, మూడు మండలాలు మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, పాలవలస మురళీకృష్ణ, బొంగు చిట్టి రాజు మరియు కొండపల్లి బాలకృష్ణ, మూడు మండలాల జడ్పీటిసి సభ్యులు అలజంగి రవికుమార్, మామిడి బాబ్జి, బలగ రేవతమ్మ, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణి, ఎంపీపీ మజ్జి శోభారాణి, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, మూడు మండలాల జెసిఎస్ కన్వీనర్లు, పట్టణ జేసీస్ కన్వీనర్, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, సచివాలయం కన్వీనర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, వైసిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు రోగుల పట్ల వివక్షను విడనాడండి : డా. చప్పిడి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ పట్టణం పేర్రాజుపేట లెప్రసీ కాలనీ నందు ఆసోసియేషన్ ఆఫ్ అలైన్స్ క్లబ్ కాకినాడ సేవాశక్తి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై కె లక్ష్మినాగేంద్ర అధ్యక్షతన లెప్రసీ వ్యాధిగ్రస్తులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్పర్సన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా లయన్స్ క్లబ్స్ వైస్ గవర్నర్ అలై వనం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చప్పిడి మాట్లాడుతూ లెప్రసీ వ్యాధిగ్రస్తులు పట్ల వివక్షను విడనాడాలని లెప్రసీ వ్యాధి అనేది అంటువ్యాధి కాదు అని అందర్నీ సమన్వయంతో చూసినప్పుడే వారు మానసికంగా ఉల్లాసంగా ఉండడానికి దోహదపడుతుందని అన్నారు. అలాగే ఈ వ్యాధిగ్రస్తులు సరైన పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, రోజు కచ్చితంగా వ్యాయామం చేస్తూ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వైస్ గవర్నర్ శ్రీనివాస్ మాట్లాడుతూ లెప్రసీ వ్యాధిగ్రస్తులతో కలిసిమెలిసి ఉండాలని దూరం పాటించడం అనే భావం ఉండకూడదు అని అన్నారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన సేవాశక్తి క్లబ్ సభ్యులను అభినందించారు. అనంతరం కాలనీవాసులందరికీ దుప్పట్లు, స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అలై గణేష్,జెడ్ సి అలై దుర్గాసుభద్ర, డిసిసి అలై కె.వరలక్ష్మి, అలై వనం ఉపేంద్రనాథ్, అలై కిరణ్, అలై వెంకి,అలై చంటి తదితరులు పాల్గొన్నారు.

స్పందన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలపై వారితో నేరుగా మాట్లాడి వారు సంతృప్తి చెందేవిధంగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. దరఖాస్తులు స్పందన కార్యక్రమంలో 94 దరఖాస్తులు అందాయి.

ప్రజలు అందించిన వ్యక్తిగత, సామాజిక అర్జీలు వివరాలు ఈ విధంగా ఉన్నాయి

కొమరాడ మండలం మర్రిగూడ గ్రామంలో పాఠశాల మరియు అంగన్వాడి భవనాల నిర్మాణం పూర్తి కాలేదని దానివల్ల పిల్లలు చదువులకు అంతరాయం కలుగుతుందని వాటి నిర్మాణం వెంటనే చేపట్టాలని గ్రామానికి చెందిన నిమ్మక చంద్రశేఖర్ దరఖాస్తు అందజేశారు.

కేంద్ర ప్రభుత్వం చే నడపబడుచున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం చాలా దీనంగా నడుస్తుందని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన నీడ కొరకు టెంట్స్, మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలని, పనిలోకి రాని వారికి కూడా హాజరు వేస్తున్నారని వీటిపై చర్యలు చేపట్టగలరని మాజీ శాసనసభ్యులు బొబ్బిలి చిరంజీవులు అర్జీ అందజేశారు.

బలిజపేట మండలం వెంగళరాయపురం, జనార్దనవలస గ్రామాలలో మాచినీరు అందించే వాటర్ ట్యాంక్ కు అంపావల్లి వద్ద మెట్లు విరిగిపోవడం వలన శుభ్రపరచక త్రాగునీరు అందించలేని పరిస్థితి ఏర్పడిందని, పార్వతీపురం మండలం పెదమరికీ, చినమరికీ గ్రామాల్లో నిధులు లేనందున పారిశుధ్యం పనులు జరుగడం లేదని, పరిసరాలు బాగోలేక వ్యాధులు సంభవించే అవకాశం ఉందని వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు బొబ్బిలిచిరంజీవులు వినతిపత్రం అందజేశారు.

కొమరాడ మండలం సివిని గ్రామంలో రీ సర్వే జరిపించి పాస్ పుస్తకములు ఇచ్చారని కానీ వాటిలో అనేక పొరపాట్లు ఉన్నాయని, తప్పులను సవరించాలని, కొండమందికి ఇప్పటికి పాస్ పుస్తకములు కూడా రాలేదని గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు.

కొమరాడ మండలం మర్రిగూడ గ్రామంలో కొళాయిలు సక్రమంగా లేవని గ్రామంలో అధిక జనాభా కలిగి ఉన్నారని, గ్రామానికి మంచినీటి సరఫరాకు ఒక ట్యాంకర్ను మంజూరు చేయాలని బిడ్డిక రమేష్ మరియు గ్రామస్తులు కోరారు.

కొమరాడ మండలం మర్రిగూడ గ్రామానికి చెందిన నిమ్మక నవీన్ పాలెం జంక్షన్ నుండి రావికోన వరకు బీటి రోడ్ మంజూరు చేయాలని కోరారు.

జియ్యమ్మవలస మండలం వీరబ్రహ్మోంద్రపురం గ్రామానికి విద్యుత్ సమస్య అధికముగా ఉందని సమస్యను పరిష్కరించి గ్రామానికి విద్యుత్తుని సరఫరా చేయాలని వి.రామకృష్ణ

దరఖాస్తు అందజేశారు.

సాలూరు మండలం దళాయివలస గ్రామం త్రీఫేస్ కరెంట్ లైన్ మరియు కొత్త వ్యవసాయ బోర్లు మంజూరు చేయాలని ఎం.కామయ్య మరియు ఇతర రైతులు కోరారు.

విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం గోపాల రాయుడుపేట పంచాయితీలోనున్న మోసేవలస గ్రామంను పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం ఆర్ వెంకంపేట గ్రామపంచాయతీలో చేర్చాలాని ఎం.రోహిణి మరియు గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి.జగన్నాథ రావు, జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం , డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.పి.జి.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గురుకులం ప్రవేశ పరీక్షలను తనిఖీ చేసిన పిఓ.

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రతిభా పాఠశాల, కళాశాలలో 8వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరుటకు ఆది వారం నిర్వహించిన ప్రవేశ పరీక్షలను పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ తనిఖీ చేశారు. జోగిసేట ప్రతిభా పాఠశాలలో ప్రవేశ పరీక్షలు జరిగాయి. 8 తరగతి ప్రవేశ పరీక్షకు 153 మంది దరఖాస్తు చేయగా 132 మంది హాజరయ్యారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్షకు 270 మంది దరఖాస్తు చేయగా 221 మంది హాజరయ్యారు.

ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు బహుకరణ

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో ప్రకటించిన ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బహుమతులను పంపిణీ చేస్తారు. సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పంచాయతి రాజ్ దినోత్సవం సందర్భంగా అవార్డులను పంపిణీ చేశారు. 14 గ్రామ పంచాయితీలు ర్యాంకులు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అభినందించారు. అంకితభావంతో మంచి సేవలు అందిస్తే వాటికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందని ఆయన చెప్పారు. ఇదే పనితీరు కనబరిచి మరిన్ని అవార్డులు పొందాలని ఆయన అన్నారు. జిల్లాకు చెందిన 14 గ్రామ పంచాయతీలు వివిధ విభాగాల్లో ర్యాంకులు దక్కించు కున్నాయని జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ వివరించారు. మొత్తం తొమ్మిది విభాగాలు (థీమ్ లు)లో ర్యాంకులు ప్రకటించారని ఆయన చెప్పారు. జిల్లా స్థాయిలో క్రింద తెలియజేసిన గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయి.పేదరికంలేని మరియు మెరుగైన జీవనోపాధుల గ్రామం విభాగం (థీమ్ 1)లో పార్వతిపురం మండలం చిన బొండపల్లి గ్రామపంచాయితీకి రెండవ ర్యాంక్ దక్కింది. ఆరోగ్యవంతమైన గ్రామ పంచాయతీగా విభాగం (థీమ్ 2) లో గుమ్మలక్ష్మిపురం మండలం గుమ్మలక్ష్మిపురం గ్రామ పంచాయతీకి మొదటి ర్యాంక్ లభించింది. నీటి సమృద్ధి గల గ్రామం విభాగం(థీమ్ 4)లో పాలకొండ మండలం వెలగవాడ గ్రామ పంచాయతీ, సీతానగరం మండలం జోగింపేట గ్రామ పంచాయతీకి మొదటి ర్యాంక్ లభించింది. పరిశుభ్రమైన హరిత గ్రామం విభాగం (థీమ్ 5)లో సీతానగరం మండలం జోగింపేట గ్రామ పంచాయతీకి మూడవ ర్యాంక్ లభించింది. స్వయం సమృద్ధి ఉన్న మౌళిక సదుపాయాలు కలిగిన గ్రామం విభాగం (థీమ్ 6) లో కురుపాం మండలం పెద్ద సాత్తిలి గ్రామ పంచాయతీకి మొదటి ర్యాంక్, గురుగుబిల్లి మండలం గురుగుబిల్లికి రెండవ ర్యాంక్ దక్కింది. సామాజికంగా సురక్షితమైన గ్రామం విభాగం (థీమ్ 7) లో గరుగుబిల్లి మండలం కొత్తపల్లి మొదటి ర్యాంక్ దక్కించుకుంది. సుపరిపాలన కలిగిన గ్రామం విభాగం (థీమ్ 8)లో బలిజపేట మండలం మిర్తి పలస గ్రామ పంచాయతీకి మొదటి ర్యాంక్, సీతానగరం మండలం జోగింపేట గ్రామ పంచాయతీ రెండవ ర్యాంక్, బలిజపేట మండలం పెదపెంకి గ్రామ పంచాయతీకి మూడవ ర్యాంక్ లభించింది. లింగ సమానత్వంతో మరింతగా గ్రామాభివృద్ధి విభాగం (థీమ్ 9) లో సీతానగరం మండలం జే.ఎమ్. పలస గ్రామపంచాయతీ రెండవ ర్యాంక్, సీతా నగరం మండలం దయానిది పురం గ్రామపంచా యతీ, సీతంపేట మండలం సీతంపేట గ్రామపంచా యతీ మూడవ ర్యాంక్ లు దక్కించుకున్నాయి.

వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించండి

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి, సంతృప్తి కరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరీ, ఉప కలెక్టర్ జయదేవి, కొవ్వాడ ప్రత్యేక ఉప కలెక్టర్ మురళీకృష్ణ కలసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్ మాట్లాడుతూ వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును 24 గంటల్లో ఓపెన్ చేసి పరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలని తిరస్కరించదలిస్తే సరైన కారణాలు తెలపాలన్నారు. పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రెవెన్యూ వినతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో 356 మంది అర్జీదారులు తమ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు దరఖాస్తులు అందజేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ స్పందన కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ వెంకట్రామన్, మెప్మా పి.డి కిరణ్, జిల్లా వైద్య ఆరోగ్యం అధికారి బి. మినాక్షి, డి.ఎస్.ఓ వెంకటరమణ, డి.పి.ఓ రవికుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ దేవత పండగకు కనీస సౌకర్యాలు కల్పించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం గ్రామదేవతలు శ్రీశ్రీశ్రీ ఇప్పలపోలమ్మ, ఎర్ర కంచమ్మ, బంగారమ్మ తల్లుల పండగకు కనీస సౌకర్యాలు కల్పించాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. సోమవారం జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, అన్నా బత్తుల దుర్గాప్రసాద్, రౌతు బాలాజి నాయుడు తదితరులు జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ ను కలిసి పార్వతీపురం గ్రామదేవత పండుగకు పట్టణంలో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరేళ్ల తర్వాత పార్వతీపురం గ్రామదేవతల పండుగ నిర్వహించేందుకు పట్టణ పెద్ద లు, కమిటీలు నిర్ణయించాయన్నారు. ఇప్పుడున్న పట్టణ జనాభాతో పాటు దానికి రెట్టింపుగా పండగకు భక్తులు హాజరవుతారన్నారు. కాబట్టి పార్వతీపురం మున్సిపాలిటీలో ఇప్పటినుండే పారిశుద్ధ్య నిర్వహణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. వరహాల గర్భలో జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలన్నారు. ఇప్పటికే అస్తవ్యస్తంగా ఉన్న తాగునీటి సరఫరాను మెరుగుపరచాలన్నారు. వీధిలైట్లు, విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. పండుగ రోజుల్లో దొంగతనాలు, ఆకతాయల ఆగడాలు, మందు బాబుల దురాగతాల పట్ల దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, రాష్ట్ర డ్రైవింగ్, ఆటోల ఆగడాలపై చర్యలు చేపట్టాలన్నారు. నాటుసారా, గంజాయి రవాణా విషయంలో అడ్డుకట్టు వేయాలన్నారు. పట్టణాన్ని వేధిస్తున్న ట్రాఫిక్ సమస్యపై చర్యలు తీసుకోవాలన్నారు. పండగ సందర్భంగా పట్టణంలో అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జన సైనికులు పాల్గొన్నారు.

వేసవిలో ఫుడ్ పాయిజనింగ్ ఇందుకే అవుతుంది

వర్షాకాలం, చలికాలం వచ్చిందంటే జ్వరాలు, జలుబు, దగ్గు వేధిస్తుంటాయి. అలాగే వేసవికాలం వచ్చిందంటే చాలా చాలా మంది ఫుడ్ పాయిజనింగ్ తో ఇబ్బంది పడుతుంటారు. ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం పెరుగుతూ ఉంటుంది. ఎండాకాలంలో ఫుడ్ పాయిజనింగ్ కు గురయ్యే ప్రమాదం ఎక్కువ.

అసలు వేసవిలో ఫుడ్ పాయిజనింగ్ ఎందుకు అవుతుంది, ఎండాకాలంలో చాలా మందిని వేధించే ఫుడ్ పాయిజనింగ్ కు కారణాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

వెచ్చని ఉష్ణోగ్రతల్లో బ్యాక్టీరియా పెరుగుదల: బ్యాక్టీరియా వెచ్చని ఉష్ణోగ్రతల్లో వృద్ధి చెందుతుంది. వేసవి నెలల్లో ఆహారం కలుషితమయ్యే అవకాశం ఎక్కువ. మాంసం, పౌల్ట్రీ, గుడ్లు, పాల ఉత్పత్తులు వంటి ఆహారాలు ఎండలో లేదా వేడికి ఉంచితే అందులో బ్యాక్టీరియా పెరుగుతుంది. అందుకే వేసవిలో ఆహారం త్వరగా చెడిపోతుంది. ఇలాంటి చెడి పోయిన ఆహారాన్ని తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది. వేసవిలో అప్పుడే వండిన ఆహారాన్ని తినడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. లేదంటే ఫ్రిజ్ లో ఉంచిన వాటిని తినాలి.

క్రాస్ కంటామినేషన్: ఒక ప్రాంతంలోని బ్యాక్టీరియా ఆహారంపైకి వచ్చినప్పుడు అలాంటి ఆహారం తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంటుంది. వేసవికాలంలో చాలా మంది టూర్లకు, సాయంత్రం వేళ స్ట్రీట్ ఫుడ్స్, బార్బెక్యూలు వంటి వాటిని తింటుంటారు. ఇలా బయట ఉండే బ్యాక్టీరియా ఆహార పదార్థాలపైకి చేరుతుంది.

అలాగే మాంసంలోని బ్యాక్టీరియా కూరగాయలకు, వాటిపై ఉండే క్రిములు మరోదానిపైకి చేరి ఆహారం కలుషితం అవుతుంది. అలాంటి ఆహారం తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ జరిగే ప్రమాదం పెరుగుతుంది. ఇది వేసవిలో మరింత ఎక్కువగా జరిగే అవకాశం ఉంది.

ఆహారం సరిగ్గా వండకపోతే: హానికరమైన బ్యాక్టీరియాను చంపడానికి, ఆహార విషాన్ని నివారించడానికి సరైన ఉష్ణోగ్రత వద్ద ఆహారాన్ని ఉడికించాలి. లేకపోతే అందులోని బ్యాక్టీరియా సహా ఇతర హానికరమైన క్రిములు అలాగే ఉండిపోయి అవి కడుపులోకి వెళ్లినప్పుడు ఫుడ్ పాయిజనింగ్ కు దారితీస్తాయి.

కలుషిత నీరు: కలుషిత నీరు తాగడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ జరిగే అవకాశాలు పెరుగుతాయి. వేసవిలో ప్రయాణాలు చేసేటప్పుడు, క్యాంపింగ్ చేసినప్పుడు.. నదులు, నదులు, బావులు, జలపాతాల వద్ద నీటిని తాగడం వల్ల ఈకోలి, సాల్మోనెల్లా వంటి హానికరమైన బ్యాక్టీరియా కడుపులోకి చేరుతుంది. దీని వల్ల ఫుడ్ పాయిజనింగ్ కావొచ్చు.

వేసవికాలంలో ఫుడ్ పాయిజనింగ్ తీవ్రమైన సమస్య, అయితే ఫుడ్ పాయిజనింగ్ ను నివారించవచ్చు కూడా. ఆహారం కలుషితం కాకుండా చూసుకోవడం, బయట ఆహారాన్ని తినకపోవడం, వంట వండేటప్పుడు సరిగ్గా ఉడికించడం, కలుషిత నీరు తాగకపోవడం వంటి సరైన చర్యల వల్ల బ్యాక్టీరియా కడుపులోకి వెళ్లకుండా చూసుకోవాలి. అలా చూసుకుంటే ఫుడ్ పాయిజనింగ్ కు గురికాకుండా ఉండొచ్చు.

కొబ్బరి మలై.. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం

వేసవిలో కాసేపు అలా బయటకు వెళ్తే ఉన్న ఎనర్జీ అంతా పోతుంది. నీరసించి, డీలా పడిపోతుంటాం. ఎండాకాలంలో తక్షణ శక్తి కోసం కొబ్బరి నీటిని తాగుతుంటారు చాలా మంది. కొబ్బరి నీటిని తాగడం వల్ల పోషకాలు అందడంతో పాటు డీహైడ్రేషన్ కు గురికాకుండా కూడా ఉండొచ్చు.

కొబ్బరి నీటిలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్ సహా ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. కొబ్బరి నీళ్లల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కొబ్బరి నీరు గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. మధుమేహం ఉన్నవారికి మంచిది.

వేసవి కాలంలో ఎక్కడ చూసిన కొబ్బరి బొండాల స్టాల్స్ కనిపిస్తుంటాయి. చాలా మంది నీటిని తాగేసి అందులోని కొబ్బరిని పడేస్తుంటారు. కొబ్బరి నీళ్లల్లో ఎన్ని పోషకాలు ఉంటాయో.. కొబ్బరిలోనూ అన్నే పోషకాలు ఉంటాయి. కొబ్బరి మలై తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

కొబ్బరి మలై ఆరోగ్య ప్రయోజనాలు: 1. వేసవి తాపాన్ని ఎదుర్కోవడంలో సహాయపడుతుంది: వేసవిలో కొబ్బరి నీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ కు గురయ్యే ప్రమాదం తగ్గుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవచ్చు. అలాగే ఇందులోని పోషకాలు శరీరానికి అందుతాయి. అలాగే కొబ్బరి మలైలో కూడా పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వేసవి వల్ల శరీరం వేడెక్కిపోతుంది. కొబ్బరి మలై తినడం వల్ల శరీరం చల్లబడుతుంది.

2. కొవ్వును కరిగిస్తుంది: కొబ్బరి మలైలో ఉండే ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. కొబ్బరి మలై తినడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీని వల్ల అధిక కేలరీలు తినకుండా ఆపుతుంది. ఒక కప్పు మలైలో దాదాపు 3 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది కండరాలను నిర్మించడంలో సహాయపడుతుంది. కొబ్బరి మలాలో విటమిన్ బి ఉంటుంది. ఇది జీవక్రియను గణనీయంగా మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి ఇది ఉపకరిస్తుంది. అదనపు కొవ్వును కరిగించడానికి ఇది సహాయం చేస్తుంది.

3. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: కొబ్బరి మలైలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. దీనిని తినడం వల్ల ఇన్ఫెక్షన్లను దూరం చేసుకోవచ్చు. ఇది శరీర వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. కొబ్బరి మలైలో ఉండే మాంగనీస్ ఎముకలు, బంధన కణజాలాన్ని నిర్మించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. మెదడు, నరాల కణాల సరైన పనితీరుకు దోహదం చేస్తుంది.

4. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: కొబ్బరి మలై చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. కొబ్బరి మలైను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

5. జీర్ణశక్తిని పెంపొందిస్తుంది: కొబ్బరి మలైలో జీర్ణక్రియను సాఫీగా చేసే ఫైబర్ అధికంగా ఉంటుంది. దీని వల్ల ప్రేగు ఆరోగ్యంగా ఉంటుంది. తద్వారా జీర్ణ రుగ్మతలు తగ్గుతాయి. కొబ్బరి మలైలో ఉండే ఫైబర్ కంటెంట్ సరైన ప్రేగు కదలికలను నియంత్రిస్తుంది.

ఒక కప్పు కొబ్బరి మలైలో ఉండే పోషకాలు: కార్బొహైడ్రేట్లు - 10 గ్రాములు, ఫైబర్ - 7 గ్రాములు, కొవ్వు - 27 గ్రాములు, చక్కెర - 5 గ్రాములు, ప్రోటీన్ - 3 గ్రాములు, పొటాషియం, జింక్, సెలీనియం, ఐరన్, ఫాస్పరస్.

విటమిన్ బి12 లోపమా..

శరీరానికి విటమిన్లు, ప్రోటీన్లు చాలా అవసరం. ఇవి ఉంటేనే ఆరోగ్యం ఉంటాం. విటమినల్లో విటమిన్ బి12 చాలా ముఖ్యం. ఇది మెదడు, నరాల కణాల వృద్ధిలో ప్రాముఖ పాత్ర వహిస్తాయి. విటమిన్ బి12 లోపించడం వల్ల చాలా సమస్యలు వస్తాయి. దీని లోపం వల్ల అలసట, శ్వాస సరిగా రాకపోవడం, తలనొప్పి, చర్మం పాలిపోవడం, జీర్ణ సమస్యలు వస్తాయట. శరీరంలో విటమిన్ బి12 లోపం ఉన్నవారు సోయా మిల్క్ తీసుకుంటే మంచిది.

విటమిన్ బి12 లోపం లేకుండా ఉండాలంటే పలు రకాల ఆహార పదార్థాలు తీసుకోవాలి. ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంలో పాలు, పెరుగు, పాల ఉత్పత్తులు ఉండేలా చూసుకోవాలి. తృణధాన్యాలు, గుండ్లు కూడా తీసుకోవాలి. మాంసం, సోయపాలలో కూడా తీసుకుంటే శరీరంలో విటమిన్ బి 12 లోపం రాకుండా ఉంటుంది. విటమిన్ బి12 లోపంతో బాధపడేవారు చామగడ్డ, బంగాళదుంప, మష్రూమ్ వంటివి తినాలి.

ఓట్‌మిల్‌లో విటమిన్ బి12 పుష్కలంగా ఉంటుంది. ఓట్‌మీల్‌తో పాటు మజ్జిగ, కార్న్‌ఫ్లెక్స్ తీసుకుంటే బి12 అధికంగా లభిస్తుంది. తృణధాన్యాల్లో కూడా విటమిన్ బి12 సహా ఇతర విటమిన్లు చాలా ఎక్కువగా ఉంటాయి. గుడ్లలో విటమిన్ బి12 ఉంటుంది. మీకు B12 లోపం ఎక్కువగా ఉన్నట్లయితే గుడ్లు కచ్చితంగా తీసుకోవాలి. రోజువారీ ఆహారంలో గుడ్లు తీసుకుంటే శరీరంలో విటమిన్ B12 లోపం లేకుండా ఉంటుంది. రెడ్ మీట్ లో విటమిన్ బి12 పుష్కలంగా ఉంటుంది.

ఈ వ్యక్తులు 'త్రిఫల' చూర్ణాన్ని అస్సలు తినొద్దు

ఆయుర్వేదంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అనేక కీలక సూచనలు పేర్కొనడం జరిగింది. జీర్ణ వ్యవస్థ, గుండె.. శరీరంలోని ప్రతి భాగాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఆయుర్వేద మూలికలను ఉపయోగిస్తారు. వీటిలో ఒకటి త్రిఫల. ఇది కడుపు ఆరోగ్యానికి ఒక వరం. ఉసిరి, మైరోబాలన్, జాజికాయ సహా అనేక మూలికలతో దీనిని తయారు చేస్తారు. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, విటమిన్ సి వంటి లక్షణాలు ఉన్నాయి.

దీన్ని తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గడంతో పాటు.. రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. అయితే, కొన్ని సందర్భాల్లో త్రిఫల తీసుకోవడం శరీరానికి హానికరం అని కూడా నిరూపితమైంది. ముఖ్యంగా కొందరు వ్యక్తులు ఈ త్రిఫలాన్ని తీసుకోవద్దని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మరి ఈ త్రిఫలాన్ని ఏ వ్యక్తులు తీసుకోకూడదో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

మధుమేహం ఉన్నవారు..

మధుమేహాన్ని నివారించే గుణాలు త్రిఫలలో ఉన్నాయి. అయితే ఎవరైనా ఇప్పటికే మధుమేహంతో బాధపడుతున్నట్లయితే వారు దానిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. షుగర్ ఉన్నవారు త్రిఫల తినడం ద్వారా హైపోగ్లైసీమియా సమస్యను ఎదుర్కొనే అవకాశం ఉంది. అందుకే త్రిఫల తీసుకునే ముందు.. నిపుణుడిని సంప్రదించాలి.

తక్కువ బరువు..

బరువు తగ్గినవారు, శరీరం క్రమంగా తగ్గడం ప్రారంభిస్తుంది. వీరు త్రిఫల పొడిని తీసుకోకుండా ఉండాలి. త్రిఫలలో మెటబాలిజంను సరిచేయడం ద్వారా బొడ్డు కొవ్వును తగ్గించే లక్షణాలు ఉన్నాయి. ఇప్పటికే తక్కువ బరువు ఉన్నవారు మరింత బరువు తగ్గే అవకాశం ఉంది.

కడుపు నొప్పితో బాధపడేవారు..

త్రిఫల ఉదరానికి ఒక వరం, దివ్యౌషధంగా భావిస్తారు. అయితే కడుపు నొప్పి ఉన్నవారు పొరపాటున ఈ సమయంలో పొడిని తినకూడదు. మలబద్ధకాన్ని తొలగించే అంశాలు పొడరలో ఉన్నాయి. విరేచనానికి ముందు, త్రిఫల తినడం చాలా నష్టం జరుగుతుంది.

గర్భిణీలు..

ప్రెగ్నెన్సీ సమయంలో త్రిఫల చూర్ణం తింటే గర్భస్రావం అవుతుంది. గర్భధారణ సమయంలో గ్యాస్ ఏర్పడి, మరింత ఇబ్బంది కలిగిస్తుంది. మహిళలు దీనిని నివారించడానికి త్రిఫల, ఇతర ఆయుర్వేద పదార్థాలను తీసుకోవడం ప్రారంభిస్తారు. అయితే, నిపుణుల సలహా తీసుకోకుండా ఇలా చేయడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. గర్భధారణ సమయంలో డాక్టర్ లేదా నిపుణుడి సలహాపై మాత్రమే త్రిఫల తీసుకోవాలి.

చేతివేళ్ళు మెటికలు విరుస్తున్నారా..!

సాధారణంగా చేతివేళ్ళు మెటికలు విరవడం అందరికీ అలవాటే.. అలా విడిచినప్పుడు టక్ మని శబ్దం వస్తుంది. అలా రాగానే చేతి వేళ్ళు చాలా రిలాక్స్ అయినట్లుగా అనిపిస్తుంది.. కొంత మందికి చేతి వెళ్ళ నొప్పి తగ్గిన భావన కలుగుతుంది.. కానీ ఇలా చేతి వేళ్ళు విరవకూడదట..! అలా ఎందుకు చేయకూడదంటే..!?

చేతి కీళ్ళలో గాలి నిండినప్పుడు చేతి వేళ్ళు విరిస్తే ఒక్కసారిగా ఆ గాలి అంతా పోతుంది. అలా పోవడంతో చేతి వేళ్ళు విరిచిన వెంటనే టప్ మని శబ్దం వస్తుంది. ఇలా చేయటం వలన కొన్ని సమస్యలు కూడా వస్తాయని ఆర్థోగ్య నిపుణులు చెబుతున్నారు.. ముఖ్యంగా చేతి వేళ్లకు ఉండే గ్రిప్ తొందరగా పోతుందట. చిన్న చిన్న ఉన్న వస్తువులను అను పట్టుకోవడానికి కూడా ఇబ్బంది పడతారట. వాటర్ బాటిల్ మూతలు తీయడానికి కూడా పెద్ద సాహసం చేయాల్సి వస్తుందట. అందుకుని ఇలాంటి పనులను మానుకోమని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

చేతి వేళ్ళు విరవడం వలన ఆర్థరైటిస్ సమస్య వస్తుందని చాలా మంది భావిస్తారు. కాకపోతే ఇందులో వాస్తవం లేదని నిపుణులు చెబుతున్నారు. కాకపోతే చేతివేళ్ళతో చేసుకునే చిన్న చిన్న పనులు చేసుకోవడానికి కూడా కష్ట పడాల్సి వస్తుందని.. చేతివేళ్లకు ఉండే గ్రిప్ త్వరగా పోతుందని.. చేతి వేళ్ళ కీళ్ళలో ఉండే గుజ్జు అరిగిపోయి ఇబ్బంది పడాల్సి వస్తుందని వివరించారు. అందుకే మన పెద్దవారు కూడా చేతివేళ్లు అలా విరవకూడదని చెబుతుంటారు.

డైటింగ్, వ్యాయామం లేకుండా త్వరగా బరువు తగ్గాలనుకుంటే..

మీరు బరువు తగ్గాలనుకుంటే ఈ రోజు నుంచే మొదలు పెట్టండి. ఇందు కోసం ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ప్రారంభించండి. దీని ప్రభావం త్వరలో కనిపిస్తుంది.

ఆహారం, వ్యాయామం బరువు తగ్గించడంలో మంచి ఉపకారాలు. వ్యాయామం తర్వాత శరీరంలో శక్తి కోసం గుడ్లు, మాంసం తినాలని కొందరు ఆహారాలను సిఫార్సు చేస్తారు. బరువు తగ్గాలంటే ఆహారంలో ప్రొటీన్లు పుష్కలంగా ఉండాలని వారి అభిప్రాయం. ఇప్పుడు అసలు సమస్య నాన్ వెజ్ తినని వారికే .. అప్పుడు వారు ఎలా బరువు తగ్గుతారు. కాబట్టి వారు టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. బరువు తగ్గడానికి సాత్విక ఆహారం కూడా బరువు తగ్గడంలో అద్భుతాలు చేస్తుంది. సాత్విక ఆహారం అంటే ఏంటి, దానిలో ఏం చేర్చుకోవాలి.

స్వచ్ఛమైన ఆహారం అంటే ఏంటి..?

వాస్తవానికి, సాత్విక్ ఆహారాన్ని ఆ ఆహారం అంటారు, ఇది మొక్కల నుంచి వచ్చేది. సాత్విక్ ఆహారం శరీరంలోని హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ఇది సులభంగా జీర్ణమవుతుంది. కొవ్వు పెరగడానికి సహకరించదు.

బరువు తగ్గడానికి సాత్విక్ ఆహారం ఎలా..

నిజానికి, సాత్విక్ ఆహారంలో నూనె, మసాలాల వాడకం చాలా తక్కువ. అందుకే బరువు తగ్గించడంలో ఇది చాలా మంచిదని భావిస్తారు. సాత్విక్ ఆహారంలో పచ్చి కూరగాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్ ఉంటాయని డైటీషియన్లు చెబుతున్నారు. వాటిలో దాదాపు కొవ్వు ఉండదు. ఫైబర్ పుష్కలంగా లభిస్తుంది. ఫైబర్ స్వయంగా బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. పీచు వల్ల ఎక్కువ సేపు ఆకలి ఉండదు, కడుపు నిండుగా ఉంటుంది. దీని కారణంగా, మీరు అదనపు ఆహారం, జంక్ ఫుడ్ తినడం నుండి రక్షించబడ్డారు. బరువు నియంత్రణలో ఉంటుంది.

మీరు బరువు తగ్గాలనుకుంటే ఆరోగ్యకరమైన ఆహారంలో ఏమిటి..

తృణధాన్యాలు-బియ్యం, గోధుమలు, బార్లీ, కాయధాన్యాలు-మూంగ్, మసూర్, చనా లేదా ఏదైనా పప్పు. కూరగాయలు- పాలకూర, పొట్లకాయ, సొరకాయ లేదా పచ్చి కూరగాయలు ఏదైనా తాజా పండ్లు- అరటి, ఆపిల్, నారింజ, దానిమ్మ, ద్రాక్ష వంటి పండ్లు, కాయలు-పచ్చి లేదా తేలికగా కాల్చిన కాయలు, విత్తనాలు, పాల ఉత్పత్తులు-మజ్జిగ, పెరుగు, వెన్న, నెయ్యి , పాలు, తీపి-బెల్లం, తేనె, నూనెలు-కొబ్బరి నూనె, ఆలివ్ నూనె, నువ్వుల నూనె, సుగంధ ద్రవ్యాలు- అల్లం, దాల్చిన చెక్క, ఏలకులు, ఫెన్నెల్, కొత్తిమీర, పసుపు, సాత్విక్ డైట్‌లో ఏం తినకూడదు

డైటీషియన్ అభిప్రాయం ప్రకారం, సాత్విక్ ఆహారంలో వెల్లుల్లి, ఉల్లిపాయలు, నూనె, మసాలాలు ఉపయోగించవద్దు. ఇలా చేయడం వల్ల త్వరగా బరువు తగ్గడంతోపాటు మీ ఆరోగ్యాన్ని కూడా హెల్తీగా ఉంచుతుంది.

వేసవిలో ఎటువంటి ఆహారం తీసుకోవాలి

ఆయుర్వేదంలో వేసవి కాలాన్ని గ్రీష్మరుతువుగా పేర్కొంటారు. సూర్యుడు తన తాపంతో మన నుంచి బలాన్ని గ్రహిస్తుండటంవల్ల ఒంట్లో కఫం కరిగిపోయి ద్రవంగా మారుతుంది. జఠరాగ్నిని చల్లబరిచి అగ్ని మాంద్యానికి దారితీస్తుండటంవల్ల ఆకలి తగ్గుతుంది. ఒంట్లో తలెత్తే అన్ని వ్యాధులకు అగ్నిమాంద్యమే మూలం. ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి.

తిన్న వెంటనే తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. ఆహారం కాస్త జిడ్డుగా ఉండేటట్లు చూసుకోవాలి. నెయ్యి, నూనెను మితంగా తీసుకోవాలి. వేసవిలో బచ్చలి కూర, క్యాబేజీ, పొట్లకాయ, బీరకాయ, పొన్నగంటి కూర, బుడిద గుమ్మడికాయ, కాకరకాయ లాంటి కూరలు తినాలి. పేలాల పిండిలో పంచదార కలుపుకొని తింటే శరీరానికి చలువ చేస్తుంది.

మధురంగా ఉండే పండ్లు, పండ్ల రసాలు తీసుకోవాలి. పనస, అంజీరా, ఖర్జూరం, ద్రాక్ష తదితరవాటిని తీసుకోవాలి. గోధుమలు, గోధుమ రవ్వతో అన్నం, ఉప్మాలాంటివి తినాలి. పుల్లటి పెరుగు మంచిది. తీయటి పెరుగే తినాలి. పాలతో చేసిన పాయసాలు తినాలి. గోరువెచ్చని పాలలో అటుకలు వేసి కొంతసేపైన తర్వాత తినాలి. రాత్రిపూట రెండు స్పూన్ల ధనియాలు గ్లాసు నీటిలో నానబెట్టాలి. తర్వాత రోజు ఉదయం ఆ నీటిని తాగాలి. వేడి తగ్గుతుంది. చెరుకురసం కన్నా చెరుకు ముక్కలు నమలడం చాలా మంచిది. జలకర పొడి, నీరు, నిమ్మరసం కలుపుకొని తాగడం మేలు చేస్తుంది. చిలక్కొట్టి చేసిన మజ్జిగ తేలికగా జీర్ణమవుతుంది. రాత్రి పడుకోవడానికి ముందు పాదాలకు, మాడు మీద కొబ్బరినూనె రాసుకుంటే నిద్ర బాగాపడుతుంది. వడదెబ్బ నివారణకు గంధం ఉపయోగపడుతుంది. ఒక చెంచా గంధం ముద్దను గ్లాసు నీటిలో కలిపి రెండుపూటలా తాగితే వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది. తెలుపు, నీలం, ఊదా, ఆకుపచ్చరంగు దుస్తులు ధరించడం మంచిది.

జిల్లా ఎస్పీని కలిసిన మహిళా పోలీసులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ను మహిళా పోలీసులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు .జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మహిళా పోలీసులతో మాట్లాడుతూ.. పోలీసు శాఖకు ప్రజలకు అనుసంధానంగా ఉంటూక్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవడం ద్వారా ముందస్తు సమాచారం సులభంగా పొందవచ్చునారు. నేరనివారణతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు ఆటంకం కలగకుండా చేయవచ్చని తెలిపారు.

గ్రామాలలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాల సమాచారం ఉన్న ముందస్తుగా స్థానిక ఎస్.హెచ్.ఓ గారికి తెలపాలన్నారు.

బాల్యవివాహాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని మరియు సైబర్ క్రైమ్స్ తదితర మోసాల పట్ల, రోడ్డు భద్రత నియమాలు, దొంగతనాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భారతీయ జనతా రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులుశ్రీ కేతనన్ సురేంద్రమోహన్ పిలుపుమేరకు అనకాపల్లి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు గేదెల స్వరూప్ అధ్యర్యంలో సోమవారం అనకాపల్లి ఆర్జిఓ కు రాష్ట్రంలో ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ మెమొరండం సమర్పించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తాను ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు మా పార్టీ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా మెగా డీఎస్సీ ఇస్తానని రాష్ట్రంలో ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేస్తానని నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చడం జరిగింది కానీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్న రాష్ట్రంలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకపోవడం విచారకరం ఆంధ్రప్రదేశ్ పర్యటనలు భాగంగా కేంద్రమంత్రి ప్రధాన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో 50677 ఉద్యోగాలు టీచర్ పోస్టులు ఖాళీ ఉన్నవని వాటిని వెంటనే భర్తీ చేయాలన్నారు. అయినప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుంది ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు న్యాయం జరిగే విధంగా వెంటనే డీఎస్సీ ప్రకటించి భావిభారత పౌరులను మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి వెంటనే నియామకాలు జరపాలని లేనియెడల భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు

. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు కొండలరావు, మొగ్గ మురళి, మోహన్, జయంత్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో పంచాయితీ స్థాయిలో సుపరిపాలన సాగుతుంది : బూడి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాతి పిత మహాత్మ గాంధీజి కలలు కన్న స్వరాజ్యం, అంబేద్కర్ ఆశలు నెరవేర్చడానికి వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ దశలో భాగంగానే గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారం, సేవల కొరకు సచివాలయలు, రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలు, యువత కోసం డిజిటల్ లైబ్రరీలు, ప్రజల ఆరోగ్యం కోసం విలేజ్ క్లినిక్ లు, మరీ ముఖ్యంగా స్వచందంగా సేవల అందించేందుకు వాలంటీర్లు ఏర్పాటు చేసి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో పంచాయతీ స్థాయిలో సుపరిపాలన సాగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ %ఇ% గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు.

తన తండ్రి గ్రామ సర్పంచ్ గ ఉన్నప్పటి నుండి మారుమూల గ్రామమైన తారువను అభివృద్ధి చేసిన క్రమంగా అదర్శనీయమాని, 1988 తను రాజకీయంగా వార్డు స్థాయి నుండి ఉపసర్పంచ్, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపిపి, జెడ్పీటీసీ, శాసనసభ సభ్యుడిగా, ప్రస్తుత పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా గ్రామ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి లో

గ్రామాల తాలూకు ప్రతి సమస్యను క్షుణ్ణంగా తెలుసుకుని గ్రామాల అభివృద్ధి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నానని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం మండల స్థాయి ఉత్తమ పంచాయితీ పురస్కారం -2023 ప్రధానం చేశారు. కేటగిరీల వారిగా ఎంపికైన పంచాయిలకు ఆ శాఖ మంత్రి ముత్యాలనాయుడు చేతుల మీదుగా పురస్కారాలు అందజేసారు. స్వయం సమృద్ధి కలిగిన గ్రామపంచాయతీ గా మాడుగుల. పిల్లల స్నేహపూర్వకకలిగిన చింతలి వల్లపురం, పరిశుభ్రమైన మరియు హరిత పంచాయితీగా ఎం.కోటపాడు పురస్కారాలు దక్కించుకున్నాయి.

పంచాయతీల నిర్వీర్యం చేసి అవార్డులను పంచడం విడ్డూరంగా వుంది

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో గ్రామ పంచాయతీలకు ఇచ్చే అవార్డుల్లో అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే ఆనాడు పొందిందని కానీ జగన్ రెడ్డి పరిపాలనలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీలను నిర్వీరయం చేయడం వలన ఒక్క అవార్డు కూడా పొందలేకపోవడం జగన్ రెడ్డి పనితీరుకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ ప్రభుత్వాన్ని దుయ్యబెట్టారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 14,15, ఆర్థిక సంఘం నిధులను దారి మళ్లించి పంచాయితీలను అభివృద్ధి చెందకుండా నిర్వీర్యం చేశారని పార్టీ దీనికి నిరసనగా వైసీపీ పంచాయతీ సర్పంచులుగా ఎన్నికైన ఎంపీటీసీలు జడ్పిటీసీలు మండల అధ్యక్షులలో సహా రోడ్లపైకి వచ్చి వారి చెప్పులో వారు కొట్టుకుంటూన్న, మరియు భిక్షాటన చేసి కుంటున్న వైనాన్ని వైసిపి ప్రభుత్వం లోనే చూస్తున్నామని, ఇది చాలా దుర్మార్గమైన చర్యగా వైసిపి వారి రోడ్డుకి ఎక్కడం జగన్ రెడ్డికి కళ్ళుక కనపడకపోవడం విచారకరమని, అదే విధంగా అనకాపల్లి జిల్లాకు చెందిన గ్రామీణ అభివృద్ధి మంత్రి పట్టించుకోక పోవడం వల్ల రాష్ట్రంలో ఏ జిల్లాకి గానీ సొంత జిల్లాకు గాని రాకపోవడం మంత్రి ముత్యాల నాయుడు అనమర్థత పాలనకు నిదర్శనమని వెంకటరావు అన్నారు. మరో తెలుగు రాష్ట్రమైన తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంచాయతీ అవార్డుల్లో 13 దక్కించుకొని దేశంలోనే ఖ్యాతిని పొందిందని, కెసిఆర్ మోడీని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ రాష్ట్రానికి రావలసిన నిధులు కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారని అయినప్పటికీ కేంద్రం ప్రకటించిన అవార్డుల్లో 13 పొందడం వారు ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమని వెంకటరావు వ్యాఖ్యానించారు. తగదు నమ్మా అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సిగ్గు ఎగ్గు లేకుండా పంచాయతీ నిధులను దోచుకునినిర్వీర్యం చేశారని, కేంద్రం ఇచ్చేదేంది మనమే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పంచాయతీలకు అవార్డులు ఇచ్చుకుందామని ప్రకటించుకోవడం అంటే జగన్ రెడ్డి అసమర్థకు నిదర్శనం కాదా అని వెంకటరావు ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్ర అధికారులు ఢిల్లీలో రాష్ట్రపతి,కేంద్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి చేతులు మీదుగా 2015 లో 47 అవార్డులు 2016 లో 8 అవార్డులు 2017లో 20 అవార్డులు 2018లో 14 అవార్డులు వెరసి ఆ నాలుగు సంవత్సరాలలో 89 అవార్డులు సాధించిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని 2019 - 20 సంబంధించిన అవార్డులు వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికారులు అందుకున్నారు ఆ తర్వాత గత వైభవంతోటే సరిపెట్టుకోవలసి వచ్చిందని ఇది వైసీపీ అసమర్థ పాలనకు నిదర్శనమని ఇప్పటికైనా కళ్ళు తెరిచి పంచాయతీలకు ఇవ్వవలసిన నిధులను విడుదల చేసి ఒక గ్రామీణాభివృద్ధికి తోడ్పడాలని వైసీపీ ప్రభుత్వానికి వెంకటరావు హితవు పలికారు.

గుర్తింపు యూనియన్ అసమర్థతతోనే కార్మికులకు న్యాయం జరగడం లేదు: ఐఎన్టీయూసీ

గాజువాక, (విశాఖ సమాచారమ్): గుర్తింపు యూనియన్ చేతకానితనంతో కార్మికులకు ఇబ్బందులు విశాఖ స్టీల్ప్లాంట్లో గుర్తింపు యూనియన్ చేతకానితనానికి, నిర్లక్ష్యానికి కార్మిక వర్గం పలు ఇబ్బందులు పడుతుందని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. యూనియన్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల స మావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా బాధ్యతలు చేపట్టి ఏడాది అయినప్పటికి ఏ ఒక్క హామి నేరవేర్చలేదన్నారు. గత గుర్తింపు సంఘం చేసిన తప్పులను మరల ప్రస్తుత గుర్తింపు సంఘం చేస్తుందని ఆరోపించారు. వేతన సవరణ విషయంలో కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఇది పూర్తిగా గుర్తింపు యూనియన్ నిర్లక్ష్యమని, చేతకాకపోతే కార్మిక వర్గానికి క్రమపాణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అధ్యక్షుడు నీరుకొండ రామచంద్ర రావు మాట్లాడుతూ గతలో ఇంటర్ ఆధ్వర్యంలో కార్మిక వర్గానికి మేలు చేసే విధంగా చేసిన ఒప్పందాలను తిరిగి పునరుద్ధరించాలన్నారు. వైఎస్సార్టీయూసీ ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప మాట్లాడుతూ ప్లాంట్ క్లిష్ట పరిస్థితుల్లో ఉందని, దీనిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరి సహకారం కావాలన్నారు. టీవీస్టీయూసీ ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు మాట్లాడుతూ కార్మికుల ఇబ్బందు లను యాజమాన్యం, గుర్తింపు సంఘం పట్టించుకోలేన్నారు. కార్యక్రమంలో నాయకులు కారు రమణ, ఎ.శ్రీనివాసరావు, కరణం సత్యారావు, సుబ్బయ్య, సుద రృన్ రావు, ఎస్.ఏ.నాయుడు, ఎండీ.రఫీ, కవిరి అవతారం, మారుపూడి పరదేశ, పిట్టా రెడ్డి, మొల్లి ఈశ్వరరావు, గొండేశి ప్రభాకర్రెడ్డి, గంగవరం గోపి, రాథోడ్, వెంకటరాజు, గోపిశెట్టి వెంకటరావు, మురళి, ఈశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

జనం విశ్వసించే ఏకైక వ్యక్తి జగన్

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని వినూత్న కార్యక్రమం జగనన్న మా భవిష్యత్ అని, ఈ మెగా పీపుల్స్ సర్వే ద్వారా ఇప్పటివరకూ రాష్ట్రంలోని కోటి కుటుంబాలను నేరుగా కలిశామని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ తెలిపారు.

ఈ కార్యక్రమానికి క్షేత్రస్థాయిలో వస్తున్న స్పందనతో ప్రతిపక్షాలు ఉలిక్కి పడుతున్నాయని అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో మొత్తం పది నియోజకవర్గాల్లో ఈనెల 7 నుంచి ఇప్పటివరకూ 5,26,632 కుటుంబాలను నేరుగా కలిశామని అన్నారు. ప్రజలకు అందుతున్న లబ్ధిని వివరిస్తూ మెగా సర్వేలో వైఎస్సార్ సీపీకి వారంతా చూపిస్తున్న సానుకూల ధోరణితో ప్రతిపక్ష పార్టీ నిద్రలేని రాత్రులను గడుపుతోందన్నారు.

ప్రజల ఇళ్లను నేరుగా సందర్శించి వారితో వ్యక్తిగతంగా మాట్లాడినప్పుడు మాత్రమే ప్రభుత్వం పట్ల వారి దృక్పథం చూడగలమని, ప్రస్తుతం వైఎస్సార్ సీపీ కార్యకర్త నుంచి నాయకుల వరకు దీన్ని అస్వాదిస్తున్నారన్నారు. ప్రతి నెలా 1వ తేదీన పెన్షన్ పొందుతున్న వృద్ధుల ముఖాల్లో అది కనిపిస్తోందని, అమ్మ ఒడి కృతజ్ఞతతో పిల్లలను బడికి పంపుతున్న ఆ తల్లుల చిరునవ్వుల్లో, నవరత్నాల అమలులో లబ్ధి పొందుతున్న కుటుంబాల ఆశీస్సులతో ప్రజా స్పందన తెలుసుకోగలుగుతున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు, వారి పిల్లలు తమ భవిష్యత్తు కోసం విశ్వసించే ఏకైక వ్యక్తి సీఎం జగన్ అని ఈ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా తేటతెల్లమైందని కృష్ణదాస్ పేర్కొన్నారు.

జీవించే హక్కు కోసం, పునరావాసం కోసం గిరిజనుల పోరాటం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జీవించే హక్కు కోసం పునరావాసం కోసం గిరిజనుల పోరాటం పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజల ఆందోళన పుస్తకావిష్కరణ సభ బైపాస్ కాలనీలోని రైతు కూలీ సంఘం కార్యాలయంలో జరిగింది.ఈ పుస్తకాన్ని ప్రజా కళాకారుల సమాఖ్య రాష్ట్ర నాయకులు కామ్రేడ్ రౌతు వాసుదేవరావు ఆవిష్కరించారు. పుస్తక పరిచయాన్ని రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ సింహాద్రి ఝాన్సీ గారు పరిచయం చేశారు. ఈమె మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల సమస్యలు ,ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిర్వాసితుల పోరాటం గురించి వివరించారు. పోలవరం నిర్వాసితులు మూడు లక్షల వరకు ఉన్నారని భూసేకరణ చట్టంలోని పునరావాస అంశాలన్నింటినీ అమలు చేయకుండా ఎత్తివేసే వైఖరిని ప్రభుత్వం తీసుకుందని వివరించారు రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ దంతులూరి వర్మ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలపై 2004వ సంవత్సరం నుండి రైతు కూలీ సంఘం, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకత్వం ఆందోళన ఫలితంగానే రెండు గదుల ఇల్లు నిర్మాణం సాధ్యపడిందని, భూమికి భూమి, అడవికి అడవి ,సమగ్ర పనరావాసం అన్నది ప్రజలందరి నినాదంగా మారిందని చెప్పారు. నిర్వాసితుల సమగ్ర రాష్ట్రీయ పునరావాసం కోసం పోరాడుతున్నారని వివరించారు .ఈ సభకు రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఉయకముత్యాలు అధ్యక్షత వహించారు. ఈ సభలో గిరిజనులు, రైతు కూలీలు రైతులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు వేగంగా పరిష్కరించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందనలో వచ్చిన దరఖాస్తులు ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా తప్పక పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుకు జవాబు ఇచ్చే క్రమంలో స్పష్టంగా ఉండాలన్నారు. ఎస్.ఎల్.ఎ. సమయం దాటకుండా జవాబులు పంపించాలన్నారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 197 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి : కలెక్టర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దేశంలో గ్రామాలన్నీ అభివృద్ధి చెందినట్లయితే దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. పంచాయితీ రాజ్ దినోత్సవం పురస్కారించుకొని సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా సర్పంచ్ లు కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ పథకాలను అర్హులందరూ ఉపయోగించు కునేలా అవగాహన కల్పించాలన్నారు. మహాత్మా గాంధీ పిలుపునిచ్చిన గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే సమస్యలను సవాళ్లుగా తీసుకోవాలన్నారు. అన్ని పారామీటర్లలో ఉన్నత స్థాయిలో నిలిచే విధంగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం పరిశుభ్రత, ఆరోగ్యం, విద్యా, ఉపాధి, వ్యవసాయ రంగాలలో సుస్థిర అభివృద్ధి సాధించాలన్నారు.జిల్లా పంచాయతీ అధికారి ఆర్.కిరణ్ రాజ్ మాట్లాడుతూ 2010 ఏప్రిల్ 24 న తొలిసారిగా అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ రోజున రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి మండల స్థాయిలలో వివిధ కేటగిరీలలో బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. 9 కేటగిరిలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామపంచాయతీలకు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ అవార్డుల (9%ఇ%కా27) ప్రధానం చేయుట జరుగింది.

రాష్ట్ర స్థాయిలో 26 జిల్లాల నుండి 27 అవార్డులకు గానూ అనకాపల్లి జిల్లా 2 అవార్డులు దక్కించుకోవడం జరిగినది.

అవి దేవరపల్లి మండలం తారువా గ్రామపంచాయతీ హెల్తీ పంచాయతీ కేటగిరిలలో ప్రథమ స్థానం పొందగా, అనకాపల్లి మండలం మార్టూరు గ్రామపంచాయతీ ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయితీ కేటగిరిలలో తృతీయ స్థానం

పొందడం జరిగింది.రాష్ట్ర స్థాయిలో నిర్వహించబడుచున్న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలలో తారువా మరియు మార్టూరు గ్రామపంచాయతీల సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు అవార్డులు స్వీకరించుట జరుగుతున్నది.ఆదేవిధముగా జిల్లా స్థాయిలో, ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో మొత్తం 27 అవార్డులకు గానూ, 20 అవార్డులను అనకాపల్లి జిల్లా దక్కించుకగా, 5 అవార్డులు అల్లూరి సీతారామరాజు జిల్లాకి, 2 అవార్డులు విశాఖపట్నం జిల్లా దక్కించుకొనుట జరిగినది. అనకాపల్లి జిల్లా వారికి జిల్లా కలక్టరు చేతుల మీదగా ఆయా సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు ధ్రువపత్రాలు ప్రధానం చేశారు.

అనకాపల్లి జిల్లాలో బహుమతులు పొందిన పంచాయితీల వివరాలు. మొదటి కేటగిరీలో చీడిగుమ్మల ప్రథమ ఎస్ నరసాపురం తృతీయ స్థానం, రెండవ కేటగిరీలో తారువా ప్రథమ, కొత్తూరు తృతీయ, మూడవ కేటగిరిలో దాలివలస ప్రథమ, కింతలి వల్లాపురం ద్వితీయ, ములకలాపల్లి తృతీయ, నాలుగవ కేటగిరీలో దీక్షితుల అగ్రహారం ప్రథమ ఎస్ కొత్తూరు ద్వితీయ బుచ్చంపేట తృతీయ, ఐదవ విభాగంలో చూచుకొండ తృతీయ ఆరవ విభాగంలో ఆరిపాక ప్రథమ, వేల్పూరు ద్వితీయ కే కోటపాడు తృతీయ ఏడవ విభాగంలో గోపాలపురం ప్రథమ, పి కొత్తపల్లి ద్వితీయ బయ్యవరం తృతీయ, ఎనిమిదవ విభాగంలో పెద్ద తీయనార్ల తృతీయ, తొమ్మిదవ విభాగంలో మల్లవరం ప్రథమ మార్టూరు తృతీయ పంచాయతీలుగా ఎంపికయ్యాయి.

ఈ కార్యక్రమంలో జిఎస్ వి ఎస్ ప్రత్యేక అధికారి మంజుల వాణి, డి ఎల్ డి వో ఉదయశ్రీ, డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు గొడుగు, పాదరక్షలు వితరణ

గాజువాక, (విశాఖ సమాచారమ్): 90వ వార్డ్ లోని సుసర్ల కాలనీ నందు గోపాలపట్నం భజన మండలి మరియు సింహాచలం సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సత్యసాయి బాబా ఆరాధన దినోత్సవం సందర్భంగా 200 మంది పేదలకు పాదరక్షలు మరియు గొడుగు వితరణ కార్యక్రమంలోని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గౌ.శ్రీ గణబాబుతో కలిసి పాల్గొన్న 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ.

2024 ఎన్నికలు మోదీకి నల్లేరు మీద నడక కాదు!

మచిలీపట్నం (అర్ఎన్ఐ): గడచిన తొమ్మిదేళ్లుగా నల్లేరుపై నడకలా సాగించిన ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు అనేక అపరోధాలు ఎదురవ్వటం మొదలయ్యాయి. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు ఇప్పటివరకు అంతంత మాత్రపు ఉనికిలో వున్న ఉభయ కమ్యూనిస్టులు ఏకమై కేంద్రం ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం ప్రారంభించటం, ఇప్పటికే అనేక రాష్ట్రాల్లోని బిజెపి యేతర పార్టీలు కూడా యేకమై నరేంద్ర మోదీ అనుసరిస్తున్న అనేక ప్రజా వైతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు సన్నాహాలు చెయ్యటంతో ఇప్పటివరకు నరైన ప్రతిపక్షం లేక ఎక చత్రాధిపత్యం చేస్తున్న నరేంద్రమోదికి ఈ చర్యలు మింగుడు పడకుండా చేస్తున్నాయని చెప్పక తప్పదు.

ఎన్నికలు మరో సంవత్సరంలో జరిగే అవకాశం ఉండగా మోదీ కి వ్యతిరేక కలయికలని అంత తేలికగా తీసివెయ్యలేని విషయంగా నిపుణులు పేర్కొంటున్నారు. కొన్నేళ్లుగా ఉనికి కోల్పోతూ వచ్చిన కమ్యూనిస్టులు తాజాగా ఏక ధ్రాటికింద కు వచ్చి ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద ప్రభుత్వాన్ని, ప్రధాని మోదీ ని గద్దె దించేందుకు ప్రజాతంత్ర, లౌకిక, వామపక్ష శక్తులు ఏకం కావలసివుంది, ఇందుకు ఐక్యత ఉద్యమాలు అవసరమని, ఆయా రాష్ట్రాల్లో ఆయా పరిస్థితులకు తగినవిధంగా పోరాడేందుకు ఏక ధ్రాటిపైకి రావాలని అప్పుడు తప్పక బిజెపి ప్రభుత్వాన్ని 2024 ఎన్నికల్లో గద్దె దించవచ్చని సీపీఐ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వినయ్ విశ్వం, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు ప్రకాష్ కారత్ లు ఇప్పటికే పిలుపు ఇవ్వటం గమనార్హం.

ఇదిలా ఉంటే అంబేద్కర్ జయంతి సందర్భంగా విజయవాడలో సీపిఐ, సీపీఎం పార్టీలు సంయుక్తంగా చేపట్టిన ప్రచారభేరి సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వినయ్ విశ్వం మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ విజయవాడ ను అడ్డాగా చేసుకుని ఉద్యమాలు జరిపిన చంద్ర రాజేశ్వరరావు, పుచలపల్లి సుందరయ్య లు జరిపిన ఉద్యమాలు, తెలంగాణా పోరాటలు గుర్తిస్తాయని చెప్పటమంటే విజయవాడ గడ్డపై ఎంతటి పోరాట పటిమ ఉందో గుర్తు చేస్తాయి.ప్రధాని నరేంద్రమోడీ అనుసరిస్తున్న మతోన్మాద హిందూ సిద్ధాంతానికి ప్రత్యామ్నాయ్యం సిద్ధాంతం కమ్యూనిస్టుల వద్ద ఉంది. ఈ విషయం లో మోదీ హిందూ వ్యతిరేక భావాల్ని తిప్పికొట్టే సన్నాహాలు ఉభయ కమ్యూనిస్టులు సిద్ధం చేశారని తేట తెల్లం అవుతోంది. మార్క్సిజం సిద్ధాంతం కమ్యూనిస్టుల వద్ద వున్న గొప్ప అయుధమని దాన్ని అవలోకనం చేసుకుని మార్క్సిజం సిద్ధాంతం తో ముందుకు నడవాల్సిన అవసరం కమ్యూనిస్టుల మీదే ఉందని వినయ్ విశ్వం కోరటం అంటే ఆ సిద్ధాంతం ప్రభావం ఎంతో ఉందొ అనేది తెలుస్తోంది.ఇంకా మార్క్సిజం అనేది ఒక శాస్త్రము అని, కారల్ మార్క్స్ చెప్పినట్లు పెట్టుబడి అనేది వ్యవస్థను మొత్తం తన బానిసలుగా చేస్తుందని,పెట్టుబడి విస్తరించే కొద్దీ ఉద్యోగులు,

రచయితలు,సాంస్కృతికులను బానిసలుగా మారుస్తుందని, ప్రస్తుతం మోదీ అవలంభిస్తున్న విధానాలు అవే అన్నారు.అన్నివిషయాలపై దారాళంగా మాట్లాడే బీజేపీ నాయకులు అదాని అంత భారీ ఆస్తులకు యజమాని ఎలా అయ్యాడో అనే విషయం మాత్రం పై నోరు మెదపరని వినయ విశ్వం ద్వజమెత్తటం అంటే బిజేపీ కి వ్యతిరేకపనవాలు మొదలైనట్లే అనే చెప్పాలి.పైగా ఏమాత్రం అవినీతిమచ్చ లేని కమ్యూనిస్టులకు ఉడి, ఐటి,సిబిఐ ల భయాలు లేవని, పైగా తమకు ఎన్నికల కమిషన్ సర్టిఫికెట్ తో పనిలేదని, ప్రజల్లో వుంటూ ప్రజలుచ్చే సర్టిఫికెట్ ప్రధానం అనే వారి వాదం బీజేపీ పట్ల కమ్యూనిస్టుల ధ్రువ వ్యతిరేక వైఖరి తెలియ చేస్తోంది. సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు సీనియర్ నేత ప్రకాష్ కారత్ కూడా బీజేపీ ప్రభుత్వం పై ఆరోపణలు గుప్పించటం పరిశీలిస్తే, అన్ని పర్టలను ముఖ్యంగా అంబేద్కర్ ని దేవుడిల భావించే ఎస్ సి, ఎస్ టి, ఇతర నిమ్న జాతి కులాలను బీజేపీకి దగ్గరకు రాకుండాను, ఇప్పటికే వున్న వారిని దూరం చేసే ప్రయత్నం స్పష్టంగా కన్పిస్తోంది.కారణం కారత్ మాటల్లో బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ లు అంబేద్కర్ ని స్వంతం చేసుకునేందుకు కుట్ర చేస్తూ తద్వారా బడుగు, బలహీన వర్గాల ఓట్లను ఆకట్టుకునే ఆలోచనలో వున్నాయని ఆరోపించటమే!ఒక వంక అంబేద్కర్ కులతత్వ,సామాజక న్యాయంకోసం పోరాడి, మనువాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన మహోన్నత వ్యక్తి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అయితే, అలాంటిది మనువాద ఆధారంగా మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తోందని కారత్ మండి పడ్డారు.

ఇవి పరిశీలిస్తే బీజేపీ పుణ్యమా అన్ని విడిపోయి విడివిడిగా ఉండి బలహీన పడిన వామపక్షాలు జరిగిన పొరపాటు గ్రహించి తిరిగి బలపడేందుకు ఏకమైయి ఒకే ధ్రాటిమీదకు వచ్చే రోజులు దగ్గర్లోనే వున్న విషయం స్పష్టం అవుతోందని చెప్పకతప్పదు. ఇప్పటికే బీజేపీయేతర రాష్ట్రాల్లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తప్ప ఇంచు మించు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు విపక్షాల నేతలు ఏక ధ్రాట మీదకు వచ్చారనే చెప్పాలి.

బీజేపీ ప్రభుత్వానికి అటు ఉభయ కమ్యూనిస్టులు, ఇటు బీజేపీ యేతర ప్రభుత్వాలు, విపక్షాల నేతలు బీజేపీ కి ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా ఏకమవటం ఒక ఎత్తయితే -ఇటు ప్రజల్లో కూడా అసంతృప్తి రగులుతూనే ఉంది. కారణం దారుణంగా పెరిగిన గ్యాస్ ధరలు, అన్ని నిత్యావసరాలపై ప్రభావం పడి దారుణంగా రేట్లు పెరగటానికి కారణమైన డీజల్,పెట్రోలు ధరలు, రద్దు అయిన అనేక రకాల రాయితీలు,ఇలా ఎన్నో సమస్యలు బీజేపీ దాని ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత పెంచుకుంటున్నాయి. సర్జికల్ స్ట్రైకింగ్, నిరాటంకంగా రాకెట్లను నింగికి పంపటం,దేశరక్షణ చర్యలు పటిష్టం చెయ్యటం లాంటివి దేశానికి అభివృద్ధి పదంలో ఉండవచ్చు గాని, ఇవేమి సామాన్యుడికి సంతృప్తి కల్గించలేవు. వారికి కావలసింది వారి అదాయానికి లోపు వుండే వ్యయాలు మాత్రమే!అంటే తాము

ప్రధాని నరేంద్ర మోదీ

సంపాదించే దానిలో నిత్యావసరాలు, రవాణా చార్జీలు,అందుబాటులో విద్య, వైద్య లోపేలైన వైద్యం ఇవి మాత్రమే సామాన్యులకు కావాల్సింది. నేటి పరిస్థితుల్లో అవేమి అంతగా అందుబాటులో లేవనే చెప్పాలి. పైగా కొన్ని రాష్ట్రాల్లో కొందరిపై క్షణాల్లో చర్యలు తీసుకునుండగా మరికొన్ని రాష్ట్రాల్లో ప్రేక్షకపాత్ర పోషిస్తూ చేయూత ఇస్తున్నారనే ఆరోపణలు, అసంతృప్తులు వున్నాయి.ఈకారణాలు మరింత భూతద్దంలో చూపేందుకు అటు వామపక్షాలు, ఇటు బీజేపీ యేతర ప్రభుత్వాలు రానున్న ఎన్నికల్లో సామాన్య ఓటర్లను బీజేపీ కి వ్యతిరేకంగా ఉండేలా , బీజేపీని అధికారానికి దూరం చేసేలా ప్రయత్నాలు ప్రారంభం అయినప్పటికి రాను రాను మరింత విజ్రంభించి బీజేపీ పై పోరుకు సిద్ధం అవుతున్నాయి. గడచిన రెండు విడతల ఎన్నికల్లో విజయం సాధించినంత తేలికగా బీజేపీ దాని నేత నరేంద్ర మోదీ కి రానున్న

2024 ఎన్నికలు అంత తేలికగా వుండే అవకాశాలు లేవన్న విషయం చెప్పక తప్పదు.

చలాది పూర్ణచంద్ర రావు
9491545699

దివ్యాంగుల ఉపకరణాల పంపిణీకి ఎంపిక

కొత్తపలస, (విశాఖ సమాచారమ్): మండలంలో మంగలపాలెం గ్రామానికి చెందిన శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 26, 27 తేదీల్లో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు ఏంపిక జరుగుతుందని ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ బాబు తెలిపారు. ప్రమాదవ శాత్తు కాళ్లు చేతులు పోయినవారుల్లు, పోలియోతో నడవలేనివాళ్లు, తెలిపిన తేదీలలో తమ ట్రస్టు చేరుకోవాలని తెలిపారు, వయో వృద్ధులకు వినికిడి యంత్రాలు, ఊత కర్రలు, దివ్యాంగులకు కాళ్ళు, చేతులు, మూడు చక్రాల సైకిళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. చేతులు బలంగా ఉండి నడవలేనివారికి మోటారుతో నడిచే ట్రై సైకిల్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, అదార్ కార్డు, దివ్యాంగులకు గుర్తింపు పొందిన కార్డు, అదా యదృవీకరణ పత్రం, మూడు ఫోటో లు, ఎంపిక శిబిరానికి విడిగా తీసుకు రావాలని తెలిపారు, ఎంపికకు వచ్చినవారికి ఉచిత అల్పాహారం, మధ్యాన్నం భోజనం ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు ఉంటుందన్నారు. ఎంపిక పూర్తి అయిన తర్వాత రెండునెలలు లోపు కేంద్ర మత్తిత్త శాఖవారు, ఉపకరణాలను తమ శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఘనంగా సచిన్ జన్మదిన వేడుకలు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12వ వార్డు చినగదిలో సచిన్ టెండూల్కర్ 50వ జన్మదిన వేడుకలు గొంప యెర్రాజి ఆధ్వర్యంలో అజ్జు ఎలెవెన్స్ టీమ్ ఎస్ఎన్ కెసిసి టీమ్ సభ్యులు ఘనంగా జరిపారు. కార్యక్రమంలో భాగంగా టీం సభ్యులందరూ కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అజ్జు మురళి రఘు, ఒమ్మి వెంక్, పీతల శ్రీను, పాను జాన్సన్, బమ్మి రాంబాబు చిన్న తో టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

ఏయూలో చెయిర్ ప్రొఫెసర్‌కు నిధులు అందించిన ఎంఆర్‌సి గ్రూప్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు ఎంఆర్‌సి గ్రూప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కొమ్మిరెడ్డి రాంబాబు నిధులను అందించారు. తమ సంస్థ పేరుతో ఏయూలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయాలని కోరుతూ లేఖను, చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు అవసరమైన నిధులను సైతం చెక్ రూపంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి అందజేశారు. సోమవారం ఉదయం వీసీ ప్రసాద రెడ్డితో కార్యాలయంలో భేటీ అయ్యారు. విద్యను అందించి తమ అభివృద్ధికి దోహదపడిన ఆంధ్రవిశ్వవిద్యాలయం సాధిస్తున్న ప్రగతి తనకు ఎంతో ఆనందాన్ని, సంతృప్తిని అందిస్తోందని కొమ్మిరెడ్డి రాంబాబు అన్నారు. వర్సిటీ అభివృద్ధిలో తామంగా భాగస్వాములం అవుతామన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు ధీటుగా ఏయూలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. ఏయూలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు ముందుకువచ్చిన ఎంఆర్‌సి సంస్థల మేనేజింగ్ డైరెక్టర్, ది కనకమహాలక్ష్మి కో అప్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ కొమ్మిరెడ్డి రాంబాబును వర్సిటీ తరఫున వీసీ అభినందించారు. కార్యక్రమంలో అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జేమ్సు స్టీఫెన్, పాలక మండలి సభ్యులు ఆంజనేయ వర్మ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ మేయర్" కు 20, "స్పందన"కు 83 అర్జీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): "డయల్ యువర్ మేయర్" కు 20, "స్పందన"కు 83 అర్జీలు వచ్చాయని నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో "డయల్ యువర్ మేయర్", "స్పందన" కార్యక్రమాలలో మొదట పాల్గొనగా తదుపరి అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు పాల్గొన్నారు.

ఆ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "డయల్ యువర్ మేయర్" కార్యక్రమం 20 అర్జీలు వచ్చాయని, వాటిలో విభాగాల వారీగా ఇంజనీరింగ్ కు 5, అదనపు కమిషనర్ (పబ్లిక్ హెల్త్) డాక్టర్ వి. సన్యాసి రావు కు 2, టౌన్ ప్లానింగ్ కు 6, డిసి(రెవెన్యూ) కు 2, సిఎంఓ హెచ్ కు 3, యుసిడి కు 2 వచ్చాయి. అలాగే "స్పందన" లో మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయని వాటిలో రెండవ జోన్ కు 5, మూడవ జోన్ కు 15, నాల్గవ జోన్ కు 10, ఐదవ జోన్ కు 11, ఆరవ జోనుకు 15, ఏడవ జోన్ కు 1, ఎనిమిదవ జోన్ కు 13, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు, మొత్తము 83 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన & అక్కౌంట్స్ కు 5, రెవెన్యూ నకు 13, ప్రజారోగ్యానికి 5, టౌన్ ప్లానింగ్ కు 37, ఇంజినీరింగ్ కు 16, యుసిడికి 7 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని తెలిపారు, ఆ అర్జీలపై అల సత్యం వహించిన అధికారిపై చర్యలు తీసుకునేందుకు ఉపేక్షించేది లేదని, "స్పందన" కార్యక్రమం కొంత మంది అధికారులు రానందున వారి నుండి వివరణ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత రెండు వారాలు నిర్వహించిన "డయల్ యువర్ మేయర్", "స్పందన"కు వచ్చిన అర్జీలు పరిష్కరించినట్లు నా వద్ద రిపోర్ట్ వుందని, దీని ఆధారంగా ఆయా అర్జీదారునితో నేరుగా మాట్లాడడం జరుగుతుందని, పరిష్కరించిని అర్జీలు పరిష్కరించినట్లు చూపితే, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు రవి కృష్ణ రాజు, ఎగ్జమినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి వాసుదేవ రెడ్డి, డిసి(రెవెన్యూ) ఫణిరాం, సెక్రటరీ వి. నల్లనయ్య, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, డిఇఓ శ్రీనివాస రావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ సి హెచ్ కృష్ణావాసం, పి.ఓ (యుసిడి) సూర్యకళ, డిసిపిలు, ఎసి ఏలు, పర్యవేక్షక ఇంజినీర్లు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Walk interview for HR Freshers Recruitment drive at Kakinada on 25.04.2023 @ 9.30 am

Company : Multiple Reputed Companies

Position Name* : HR - Executive / HR Operations/ HR Recruitment

Qualification – MBA (HR) (2020, 2021 & 2022 pass outs &

Salary: 2 lacs to 4 lacs pa

***Job location*: Hyderabad, Vizag, Vijayawada, Bangalore, Chennai**

No.of Positions : 30 Nos

For interview process Free Registered here ?
https://forms.gle/dsZqZt9RwzEuFxxk9

Levels of Interview process
1) HR Personal interview
2) HR Group Discussion
3) Confirmation letter Released

***Interview date:* 25.04.2023 @ 9.30 am**

Interview address:
Best Careers India,
Near Gandhinagar Raithu Market, opp.Sasthri gaari Hospital, Gandhinagar, Kakinada

Interview Google Location ?
https://maps.app.goo.gl/kQtTEzRNAVpzRhG26

For More details Cont:
jaya : 9182559539

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488